

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 27, మే 2026 | 16 పేజీలు




## రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో 4 స్థానంలో జగిత్యాల జిల్లా

- జిల్లాలో 441 ధాన్యం కేంద్రాలు ఇప్పటికీ 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం
- ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయండి
- అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

# 80 శాతం దాన్యం కొనుగోలు చేశాం

## సింగరేణిని అప్పుల కూపంగా

# మార్చింది కాంగ్రెస్



- తెలంగాణ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం
- బకాయిలు, అవినీతి, ఉద్యోగాల కోతలపై తీవ్ర విమర్శలు
- కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆగ్రహం
- డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక టీబీజీకేఎస్

2లో

గోదావరిఖని ,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, ఎల్.రమణ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, రేగా కాంతారావు, పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు హాజరయ్యారు.











కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్ల కొనుగోలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతగావడం లేదని మండిపడ్డారు.

## ధాన్యం కొనుగోలులో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

ప్రతిపైసా కేంద్రమే ఇస్తున్నా... ఎందుకీ వైఫల్యం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

2లో




### సింగరేణిని అప్పుల కూపంగా

# మార్చింది కాంగ్రెస్

**తెలంగాణ భవన్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం**

**బకాయిలు, అవినీతి, ఉద్యోగాల కోతలపై తీవ్ర విమర్శలు**

**కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆగ్రహం**

**డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక టీబీజీకేఎస్**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, ఎల్.రమణ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, రేగా కాంతారావు, పుట్ట మధూకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు హాజరయ్యారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు, 11 డివిజన్ల ప్రతినిధులు, కార్మిక సంఘ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఒకప్పుడు "సిరుల గని"గా పేరొందిన సింగరేణి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో "స్కామ్‌ల గని"గా మారిపోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి వేలాది ఉద్యోగాలు కల్పించారని, సంస్థను లాభాల బాట పట్టించారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఉద్యోగాల కోతలు జరిగినప్పటికీ, కేసీఆర్ సుమారు 19 వేల ఉద్యోగాలు ఇచ్చి సింగరేణికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు కల్పించడం పక్కనపెట్టి, ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలను కూడా తగ్గించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణికి రావాల్సిన బకాయిలు భారీగా పెరిగిపోయాయని నాయకులు పేర్కొన్నారు. 2014లో సింగరేణికి రావాల్సిన బకాయిలు కేవలం రూ.2 వేల కోట్ల పరిధిలో ఉండగా, బీఆర్ఎస్ పాలన అనంతరం కూడా టీఎస్ జెన్‌కో నుంచి సుమారు రూ.7 వేల కోట్ల వరకు మాత్రమే డ్యూస్ ఉన్నాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాల్లోనే ఈ బకాయిలు రూ.21 వేల కోట్లకు చేరాయని ఆరోపించారు. కరెంట్‌కు సంబంధించిన బకాయిల రూపంలో మరో రూ.20 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం మీద రూ.45 వేల కోట్లకు పైగా సింగరేణికి రావాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఓవర్‌డ్రాఫ్ట్ రూ.3,200 కోట్ల పరిధిలో ఉండగా, సింగరేణి ఓవర్‌డ్రాఫ్ట్ రూ.4 వేల కోట్లకు చేరడం ఆందోళనకరమన్నారు. ఒకప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్లతో ఉన్న సంస్థ, ఇప్పుడు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి



చేరుకుందని విమర్శించారు. సింగరేణి అధికారిక వెబ్‌సైట్‌లో ప్రస్తుతం 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు చూపుతున్నారని, ఆ బొగ్గుపై వచ్చిన ఆదాయానికి ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా చెల్లించారని పేర్కొన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు విలువ సుమారు రూ.1,600 కోట్లుగా ఉంటుందని, ఆ బొగ్గు ఎక్కడ ఉందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్‌తో కలిసి పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతమైన జైసల్మేర్‌లో సింగరేణితో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇందులో భారీ అవినీతి జరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. పీపీఏ, డీపీఆర్ అనుమతులు పూర్తికాకముందే సివిల్ పనులు ప్రారంభించడం వెనుక కమిషన్‌ల వ్యవహారం ఉందని విమర్శించారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్న కొద్దీ కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందన్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో టెండర్లలో భారీగా కమిషన్‌లు దండుకుంటున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే సింగరేణిని భ్రష్టుపట్టించిందని మండిపడ్డారు. కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల రుణం, పర్క్స్‌పై విధించే ఇన్‌కమ్ ట్యాక్స్ తిరిగి ఇప్పించడం, ప్రతి నెలా రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. సింగరేణిలో అవినీతి పెరగడంతో కార్మికుల జీతాలు చెల్లించేందుకు కూడా అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చి సంస్థను లాభాల బాట పట్టించారని, ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. టీబీజీకేఎస్ ప్రారంభం నుంచి కార్మిక పక్షపాతిగా పని చేస్తోందని, కార్మికుల మద్దతు రోజురోజుకూ గులాబీ సంఘం వైపే పెరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన బొగ్గు, కరెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రెగ్యులర్ మెడికల్ బోర్డులు నిర్వహించాలని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెలలో భారీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి కార్మికులను చైతన్యపరిచి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



### ధాన్యం కొనుగోలులో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ప్రతిపైసా కేంద్రమే ఇస్తున్నా... ఎందుకీ వైఫల్యం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్ల కొనుగోలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి చేతగావడం లేదని మండిపడ్డారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు "రైతు గోస బీజేపీ భరోస్తా" పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో యాత్ర చేపట్టినట్లు తెలిపారు. 1 కోటి 39 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ భవనం రెండో అంతస్తు నిర్మాణ పనులకు మంగళవారం బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. వాటితోపాటు కార్మిక ఆరోగ్య సంక్షేమ భవన పునరుద్ధరణ, షెడ్ల మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా. .రాష్ట్రానివా... సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే అన్నారు. మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం, రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమవుతోందని విమర్శించారు. ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని సూచించారు. "ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజను కొనుగోలు చేయలన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాండనీ తెలిపారు. పొరపాట్లు జరిగిన చోట గుర్తించి వెంటనే సరి చేసుకుని వడ్లను కొనుగోలు చేయాలన్నారు.

## 80 శాతం దాన్యం కొనుగోలు చేశాం

**రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో 4 స్థానంలో జగిత్యాల జిల్లా**

**జిల్లాలో 441 ధాన్యం కేంద్రాలు ఇప్పటికీ 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయండి**

**అధికారులు యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జిల్లాలో 80 శాతం దాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉన్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మీ కుమార్ పేర్కొన్నారుమంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత, జిల్లా పౌరసరఫరాల అధికారులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృదుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృదుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సీజన్ వరి ధాన్యం అధిక దిగుబడి వచ్చిందని 10 నుండి 15 శాతం వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బ్యాలెన్స్ ఉందని 10 రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసి మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని




సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు దాదాపు 80 శాతం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయినందున ఇందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మిల్లర్లకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో సమన్వయంతో రాబోయే రోజుల్లో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని 441 కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు వరకు 4.59 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వచ్చిందని 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 4వ స్థానంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన ధాన్యానికి సరిపడే గోదాములు అందుబాటులో ఉన్నాయని అంచనాలకు మించి ధాన్యం వస్తే జిల్లాలోని ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, పెద్ద పెద్ద పెల్లి లోని గోదాములకు తరలించాలని అన్నారు. ముఖ్యంగా మిల్లుల వద్ద వచ్చిన ధాన్యం అన్లోడింగ్ చేయుటకు హమాలీల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మిల్లర్లకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, మిల్లర్లు, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సమన్వయంతో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు రాష్ట్ర మంత్రిగా, స్థానిక జిల్లా మంత్రిగా పూర్తి బాధ్యతలు తీసుకొని రానున్న 15 రోజులు జిల్లాలోనే అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. సంబంధిత జిల్లా అధికారులు కూడా జిల్లా హెడ్ క్వార్టర్లలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 80 వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని అన్నారు. మిగతా వరి ధాన్యం త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని 441 కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు వరకు 4.59 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వచ్చిందని 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 4వ స్థానంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లాలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి దాదాపు రోజుకు 30 నుండి 35 వరకు వాహనాలను కొనుగోలు కేంద్రాలకు తరలించి ధాన్యం మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆరు గంటలకు ఒకసారి రిపోర్టులు తీసుకొని పర్యవేక్షిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా 233 డి సి ఎం లు, 862 లారీలు 297 ట్రాక్టర్స్ లను ధాన్యం తరలించుటకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల డిఎం జితేంద్ర ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను బరాబర్ ప్రశ్నిస్తాం

**పెద్దపల్లి పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు**

**రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను బరాబర్ ప్రశ్నిస్తామని పెద్దపల్లి పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పెద్దపల్లి పట్టణ బీఆరఎస్ నాయకులు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లు చేయకపోవడంతో అన్నదాతలు కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ హోదాలో తాము మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మాజీ ఎమ్మెల్యే పై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని పెద్దపల్లి పట్టణ బీఆరఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 10 ఏళ్ల కాలంలో బీఆరఎస్ చేసిన అభివృద్ధి పనులకే ప్రస్తుతం ఓపెనింగ్ లు చేస్తున్నారని పెద్దపల్లి పట్టణ బీఆరఎస్ నాయకులు ఎద్దేవా చేశారు. ప్రజలు అంతా చూస్తున్నారని, గమనిస్తున్నారని, ఇప్పటికైనా తప్పుడు కూతలు బంద్ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు మస్రత్ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడని, ముందు తన పార్టీలో తన స్థాయి ఏంటో తెలుసుకోవాలని హితవు పలికారు. మాట్లాడితే పదవులు వస్తాయనే ఆశతో కొందరు ఎమ్మెల్యే దృష్టిలో పడేందుకు మాట్లాడుతున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాళ్లు మొక్కిన వాళ్లు నేడు పదవుల కోసం, తమ ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారన్నారు. రెండున్నర ఏళ్లల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏం లేదని, వచ్చేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమేనని, పెద్దపల్లిలో గెలిచేది దాసరి మనోహర్ రెడ్డియే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ సీనియర్ నాయకులు కాశిపాక వాసు, ఎండీ ముఖీం, బొడ్డుపల్లి రమేష్, ఫహీం, పల్లె మధు, ఎండీ రఫీ, కుక్క మనోజ్, ఆదిల్ ఖాన్, ఎండీ అతీక్, ఎండీ ముజాషిర్, అజర్, జూబేరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు



## ఇద్దరికీ వెలుగులు ప్రసాదించిన నేత్రదాత ఓల్లాల రాజమ్మ

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఒల్లాల రాజమ్మ అనారోగ్యంతో మరణించగా, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో ఎల్విపి ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త మల్లేశం కుమారుడు రాజు, కూతురు అల్లుడు పూజిత వెంకటేష్ మనుమలు మనుమరాండ్లకు ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం,అల్లం సతీష్, క్యాతం వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు,బాలసాని సంతోష్. జీడి నవీన్. అరుకాల తిరుపతి నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు సమాజ హితం కాంక్షించి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ అభినందనలు తెలిపారు.

## బాల్య వివాహ రహిత సమాజం కోసం కదలిరండి

### -- మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

బాల్య వివాహాలు నేరమని, బాల్య వివాహ రహిత సమాజం కోసం కదలిరండి అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా గుర్తించి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు కేవలం సామాజిక దురాచారం మాత్రమే కాదని, చిన్న వయసులోనే గర్భధారణ సంభవించడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా ఎన్నో ఆరోగ్య నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిడిపిఓ మరాఠి సుగుణ మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడానికి ప్రజాప్రతినిధులు, బాధ్యత కలిగిన పౌరులంతా ప్రభుత్వానికి, అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో బి. కిషన్ (మున్సిపల్ కమిషనర్), రమ్య (ఐసిడిఎస్ సూపర్ వైజర్), రమేష్ (బాలల హక్కుల ప్రతినిధి), కౌన్సిలర్లు సొల్లు సునీత, బండ సింధుజ, సందమల్ల పుణ్య, బొరగాల మొగిలి, ఖాలిక్ హుస్సేన్, వజ్జపల్లి వెంకటేశ్వర్లు, ఇల్లందుల సమ్మయ్య, నాంపల్లి శ్రీనివాస్, గోస్కుల రాజ్ కుమార్, బాల్య వివాహ రహిత సమాజ స్థాపన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.

## నూతన పిఆర్సీ ని వెంటనే ప్రకటించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం నూతన పిఆర్సీ ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ కు ఇచ్చిన హామీ మేరకు జూలై 01, 2023 నాడు అమలులో ఉన్న డిఏ ను మాత్రమే విలీనం చేస్తూ నూతన పిఆర్సీ ని ప్రకటించి జూలై 2023 నుండి వెంటనే అమలు చేయాలని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ అమలుకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయకుండానే ఈనెల 31 వరకు పెన్షనర్స్ అందరూ నిర్ణీత ఫారంలో వివరాలను అందజేయాలని కోరి పెన్షనర్లందర్నీ గందరగోళానికి గురి చేశారని అన్నారు. తక్షణమే మార్గదర్శకాలను విడుదల చేస్తూ ఈహెచ్ఎస్ ప్రీమియం ఒక శాతానికి మించకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము తాను ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ల, పెన్షనరీ బకాయిలు ఇతర పెండింగ్ బిల్లులు 100 రోజుల లోపు చెల్లించబడునట్లు విధి విధానాలను ప్రకటించి తక్షణమే పెండింగ్ బిల్లులన్నింటిని మంజూరు చేస్తూ పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అధ్యక్షుడు భారత ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, వెంకటయ్య, కనకయ్య, హరికిషన్, పరాంకుశం సనత్ కుమార్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయించిన వ్యక్తికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష,10 వేల రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులిద్దరికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ జి. సునీత రవీంద్ర రెడ్డి ఈ మేరకు తీర్పును వెలువరించారు.కేసు వివరాల్లోకి వెళితే, 2021 ఫిబ్రవరి 18న పూడూరు గ్రామ శివారులో ఎస్సై శివకృష్ణ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,అనుమానాస్పదంగా ఉన్న ఆటోను ఆపే ప్రయత్నం చేయగా అందులోని నిందితులు పారిపోయారు.తనిఖీ చేయగా, అందులో 16 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించారు.తూర్పు గోదావరి జిల్లా దొంకరాయి గ్రామానికి చెందిన కుల్దీప్ రవికుమార్,పాంగి లైకస్ అనే నిందితులు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు.నాటి మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా,విచారణ అనంతరం న్యాయమూర్తి నిందితులకు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అప్పటి మల్యాల సీఐ కిషోర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్టు నరసయ్య,సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్.శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ హరీష్ ,సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్,కిరణ్ కుమార్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 31న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు జరగనున్నాయని వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. అండర్16, అండర్18, అండర్20 విభాగాలతో పాటు పురుషులు, మహిళలకు ప్రత్యేక విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అండర్16 విభాగంలో 100 మీటర్లు, 300 మీటర్లు, లాంగ్ జంప్, అండర్18 విభాగంలో 100 మీటర్లు, 1000 మీటర్లు, అండర్20 విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్ల పోటీలు నిర్వహించనున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగులతో పాటు 5 కిలోమీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వయోపరిమితి ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ప్రతి అథ్లెట్‌కు రూ.100 ప్రవేశ రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు +91 96183 36976 ఫోన్ నంబర్ ను సంప్రదించి ముందస్తుగా పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# రైతుల సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు

**బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతు సమస్యలు పక్కదార పట్టించి పెట్రోల్ డీజిల్ అంటూ కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేయడం ఎంతవరకు సమంజసం అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పర్తి జీవన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు జగిత్యాల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు. విద్యాసాగర్ రావు, సమన్వయ కర్త, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు మంగళవారం కార్యకర్త సమావేశం నిర్వహించారు.బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగల పార్టీరైతుల సమస్యలను పక్కదోవ పట్టాలని కాంగ్రెస్ పార్టీ పెట్రోల్ డీజిల్ అంటూ ధర్నాలు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పైన వ్యాట్ 10 శాతం తగ్గించాలిరాష్ట్రంలో ఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందిబీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కెసిఆర్ సూచనలకు అనుగుణంగా సభ్యత్వ నమోదు చేపడుతున్నాం.దశాబ్ద కాలంగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలి.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరిని సభ్యత్వ నమోదు చేయాలన్నారు.

## అత్యవసర వేళ ప్రాణదాతలుగా నిలిచిన భీమారం యువకులు

భీమారం, ప్రభాతవార్త:



సారంగాపూర్ మండలం లక్ష్మీ  ్మదేవపల్లె గ్రామానికి చెందిన జొన్నల రాజేశం, వరలక్షి  ్మ దంపతులు కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, వారిని అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. బాధితులకు శస్త్రచికిత్స కోసం ఐదు యూనిట్ల బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న భీమారం మండల కేంద్రానికి చెందిన యువ నాయకులు చెక్కపల్లి రఘు, మరిపల్లి ఆదిత్య, గంప రితీష్, కరీంనగర్‌కు చెందిన అయిత ప్రణీత్ వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చెక్కపల్లి రఘు మాట్లాడుతూ, ˘రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడవచ్చుని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. యువకుల సేవాభావాన్ని ఆసుపత్రి యాజమాన్యం, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ




కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ స్వశక్తి మహిళా సంఘ భవనంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, కమిషనర్ శ్రీనివాసరావు ల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెలమ



కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ లతో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష  ్యమని తెలిపారు. అందులో భాగంగానే మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఇట్టి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కండక్టర్ పై ఫోక్సో నమోదు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న శేఖర్పై కోరుట్ల పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. పట్టణ ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. చందుర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికతో 2016 సంవత్సరంలో శేఖర్ శారీరక సంబంధం పెట్టుకున్నాడు. బాలిక గర్భం దాల్చడంతో అప్పట్లో మెట్పల్లిలోని ఓ హాస్పిటల్లో అబార్షన్ చేయించాడు. మైనర్ బాలిక తన బాగోగులు చూసుకోవాలని శేఖర్ను బ్రతిమాలిన పట్టించుకోకపోవడంతో రెండు నెలల క్రితం వేములవాడ పోలీసులను ఆశ్రయించింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో కోరుట్ల పోలీసులు కండక్టర్ శేఖర్పై ఈనెల 18న కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పారిశుధ్యం ...నీటి సరఫరా పై మున్సిపల్ సర్వసభ్య సమావేశం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణం లో పారిశుధ్యం, నీటి సరఫరా పై మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యం లో పాలక వర్గం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పట్టణం లో జరుగుచున్న పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, రోడ్డు వెడల్పు పనుల అంశంలపై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశం లో వైస్ చైర్ పర్సన్ పెరు మాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఓలుగోతుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, మేనేజర్ ప్రశాంత్, సీనియర్ అకౌంటెంట్ లు, మెప్మా టి ఎం సి, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు యువ కార్మికులు ముందుకు రావాలి

### ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్

భూపాలపల్లి, మే 26, ప్రభాతవార్త

సింగరేణి సంస్థను ప్రభుత్వాలు ఆర్థిక వనరుగా ఉపయోగించడం ఆందోళనకరమని ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కూడా సింగరేణిపై ఇంత భారం వేయలేదని, ప్రస్తుతం సింగరేణి నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం వల్ల సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కిట్లు, మెడికల్ కాలేజీలు, గురుకుల పాఠశాలలు వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు సింగరేణి నిధులు వినియోగించడం సరైన విధానం కాదన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు సింగరేణి ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 గనులు మూతపడ్డాయని, ఒక్క కొత్త గని కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. ఒకప్పుడు 1.20 లక్షల మంది కార్మికులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య 40 వేలకే పరిమితమైందని అన్నారు. యువ కార్మికులను˘జనరల్ అసిస్టెంట్" పేరుతో అన్ని పనులు చేయించుకుంటూ వారి హక్కులను నిరక్ష  ్యం చేస్తున్నారని విమర్శించారు. జనరల్ అసిస్టెంట్లను˘మల్టీ జాబ్ వర్కర్స్"గా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పెట్టిన ఇద్దరిపై కేసు

**రేగొండ మే 26 ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఈనెల 23న రేగొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తనపై, తన మిత్రుడిని బదనం చేయడానికి కావాలనే ఉద్దేశంతో ఫేక్ న్యూస్ పెట్టి, బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యలో గొడవ జరిగేలా రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నాడని గ్రామానికి చెందిన గుర్రాల సుమన్ రెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఈ విషయంపై సుమన్ రెడ్డిని విచారించగా యువ నేస్తం గ్రూపులో పోస్టులు పెట్టిన విషయం వాస్తవమేనని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన కోలేపాక బిక్షపతి ఆ పోస్ట్ పెట్టమని చెప్పడంతోనే పెట్టానని చెప్పినట్లు ఎస్సై తెలిపారు. కాగా వాట్సాప్ గ్రూపులో ఫేక్ న్యూస్ పెట్టిన గుర్రాల సుమన్ రెడ్డి, పోస్ట్ పెట్టమని ప్రోత్సహించిన బిఆర్ఎస్ నాయకులు కోలపాక బిక్షపతి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై దాసరి సుధాకర్ మాట్లాడుతూ తప్పుడు పోస్టుల వల్ల గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య అపోహాలు ఏర్పడి, గొడవలకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యవహరించిన సుమన్ రెడ్డి పై, అతనిని ప్రోత్సహించిన కోలేపాక బిక్షపతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. సోషల్ మీడియా గ్రూపుల్లో ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకొని, తప్పుడు ప్రచారం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. వ్యక్తులు లేదా వర్గాల మధ్య విభేదాలు సృష్టించేలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై దాసరి సుధాకర్ హెచ్చరించారు.

# కోరుట్ల వార్త

## గోవిందారంలో ఎల్లమ్మ తల్లి బోనాలు

### వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొనగా, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. విప్ ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి జాతరలు, సిద్ధోగాలు ప్రజల ఐక్యతకు ప్రతీకలని, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

భీమారం, ప్రభాతవార్త:

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగను ఉమ్మడి మేడిపల్లి, భీమారం మండలాల్లో అత్యంత ప్రశాంతమైన, సామరస్య పూర్వక వాతావరణంలో జరుపుకోవాలని మేడిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మేడిపల్లి, భీమారం రెండు మండలాలకు చెందిన ముస్లిం మత పెద్దలు, ప్రముఖులతో ముందస్తు శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పండుగ వేళ ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోవధ పూర్తిగా నిషేధమని, ఆవుల అక్రమ రవాణాకు పాల్పడినా, చట్టాన్ని అతిక్రమించినా ఉపేక్షి  ంచేది లేదన్నారు. సమాజంలో మత సామరస్యానికి భంగం కలిగిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసే వారిపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మండలాల ముస్లిం మత పెద్దలు, కమిటీ బాధ్యులు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26, ప్రభాతవార్త :**



కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సిఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కేరమేరి మండలంలోని కొలం కొఠారి గ్రామానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నందున అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావు, రాష్ట్ర ఇంజనీరింగ్ ముఖ్య అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురికి కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత నిర్మాణాలను, మురికి కాలువల వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ప్రారంభించబోయే సీసీ రహదారుల ఇరువైపులా ముగ్గులు వేయాలని, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు సర్వసిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహాలను చక్కగా అలంకరించాలని, ఇందిరమ్మ ఇళ్ల ముందు పరిసరాలు చాలా శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ప్రత్యేక వేదికను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా సభకు విచ్చేసే ప్రజలకు, లబ్ధిదారులకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట్ల షామియానాలు, కుర్చీలు సిద్ధం చేసి ఉంచాలని అధికారులకు సూచించారు. సభ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రతీ అధికారి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి ఏర్పాట్లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, పీడీ ప్రకాష్ రాజు, ఇంజనీరింగ్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డీ వాప్యారుల ఇళ్లపై పోలీసులు దాడులు

రుద్రంగి ప్రభాత వార్త :



అధిక వడ్డీలు వసూలు చేస్తూ అక్రమ వసూళ్లపై ఫిర్యాదు నేపథ్యంలో రుద్రంగి ఎస్ఐ మోతిరాం ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారంరుద్రంగి మండల కేంద్రంలోని పలు ఇళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోతిరాం మాట్లాడుతూ.. రుద్రంగి గ్రామానికి చెందిదువ్వాక గంగశేఖర్ అనే వ్యక్తి ఇంటిలో అధిక వడ్డీల వ్యాపారం నడిపిస్తున్నాడని, అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సమాచారం రాగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి దువ్వాక గంగశేఖర్ ఇంటికి వెళ్లి తనిఖీలు చేశామన్నారు. వారి నుంచి 70లక్షవిలువ గల ప్రామిసరి నోట్లు, 5 చెక్కులు, రెండు బాండు పేపర్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వడ్డీపేరుతో మోసగించి ప్రజలను దోపిడీకి గురి చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎవరైనా అధిక వడ్డీ వ్యాపారం చేస్తే వారి వివరాలు ఎవరైనాతెలిపితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ మోతిరాం తెలిపారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు, రైతుకు ఇబ్బంది కలగొద్దు

## -కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 26, ప్రభాతవార్త:**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గోదాముల్లో అన్‌లోడింగ్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం లక్ష్మణచందా మండలం తిరుపల్లి గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ట్రాక్టర్ల ద్వారా రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. గోదాం ఆవరణలో బారులు తీరిన ట్రాక్టర్లను చూసి, అన్‌లోడింగ్‌లో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం మొత్తం నిల్వ సామర్థం ఎంత, ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం నిల్వ చేశారు, రోజుకు సగటున ఎన్ని ట్రాక్టర్లు వస్తున్నాయి, అన్‌లోడింగ్ కోసం ఎన్ని గంటలు వేచి ఉండాల్సి వస్తోంది అనే వివరాలను రికార్డులతో సరిచూశారు. ప్రస్తుతం షిఫ్ట్‌కు ఎంత మంది హమాలీలు పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎండలో గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.అన్‌లోడింగ్ వేగం పెంచేందుకు అవసరమైతే అదనపు హమాలీలను వెంటనే నియమించుకోవాలి. అవసరమైతే రాత్రి వేళ కూడా అన్‌లోడింగ్ కొనసాగించేలా షిఫ్టుల పద్ధతిని అమలు చేయాలి. గోదాం వద్ద రైతులకు, హమాలీలకు తాగునీరు, నీడ, మరుగుదొడ్ల సౌకర్యం తప్పనిసరిగా ఉండాలి. తహసీల్దార్, పౌరసరఫరాల అధికారులు రోజూ గోదాములను సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచాలి.ప్రభుత్వం మద్దతు ధరకు రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు చేర్చిన తర్వాత అన్‌లోడింగ్‌లో జాప్యం జరిగితే రైతుకు నష్టం. వర్షాకాలం సమీపిస్తున్నందున ఒక్క ట్రాక్టర్ కూడా ఆగకుండా చర్యలు తీసుకోండి" అని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఎంసీఎస్ సుధాకర్, లక్ష్మణచందా తహసీల్దార్ సరిత, మార్కెటింగ్ శాఖ ఏడీ, గోదాం మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు లక్ష ్యం కాగా, ఇప్పటికే 70 శాతం పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్‌ను వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ గడువు విధించారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం

## -దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

**నస్పూర్, మే 26, ప్రభాతవార్త**



2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను, మ్యూజియంను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 1 వేయి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు, ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గోదావరి నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం దర్శించుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏలకు రూ. 20 వేల వేతనం అందించాలి

## తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

## మండల అధ్యక్షురాలు ఎరుకల పద్మ

**మానకొండూర్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వివో ఏలకు రూ. 20వేల వేతనం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వివో ఎ మండల అధ్యక్షురాలు ఎరుకల పద్మ కోరారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర జేఏసీ వివోఏ ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేసి, మానకొండూరు తాహ సిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు ఎరుకల పద్మ మాట్లాడుతూ అర్హులైన వివో ఏలకు సీసీ పదోన్నతిగా కల్పించాలని, ఎస్సీ ఆర్పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. స్వప్న, కోశాధికారి ఎస్ లక్ష్మి ్మ, ఉపాధ్యక్షురాలు కే కవిత, సహాయక కార్యదర్శి రేణుక, క్లస్టర్ ఇన్చార్జి సరిత, మండల వివోఏలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను గోశాలలకు తరలింపు

**జగిత్యాలరూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు,రద్దీ ప్రాంతాల్లో యజమానులు తమ పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా రోడ్లపై తిరుగుతున్న గోవులు,ఎద్దుల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన జగిత్యాల టౌన్ పోలీసులు,దీనిపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టారు.ఈ క్రమంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై స్వేచ్ఛగా సంచరిస్తున్న ఆవు, లేగ దూడ,కోడెలను గుర్తించిన పోలీసులు, వాటిని పట్టుకుని సురక్షితంగా గోశాలకు తరలించారు.ఈ వ్యవహారంలో పశువుల యజమానుల నిర్లక్ష్యంపై గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ పట్టణ శాంతిభద్రతల దృష్ట్యా ఇటువంటి చర్యలు నిరంతరం కొనసాగు తాయని జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ హెచ్చరించారు.పశువులను రోడ్లపైకి వదిలేసే యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.రోడ్లపై పశువుల సంచారం వల్ల వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా,ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు బతుకు అగం అనే నినాదంతో తల్లులు, కిశోర బాలికలకు బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరించారు. బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు రక్షణ కోసం బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు అరుంధతి, వసంత, కల్పన, శ్యామల, సుమలత, గంగాజమున, వీఓఏ ప్రమీల, గ్రామ తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చిన్నారికి చైర్మన్ సన్మానం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :**

మెట్‌పల్లి పట్టణానికి చెందిన విద్యార్థిని మద్దికుంట గాయత్రి వచ్చేనెల 7న హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో రన్నింగ్ పోటీలకు ఎంపికయింది. కాగా ఆమెను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే క్రీడలపై దృష్టి సారించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా సాధ్యమవుతుందని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినికి సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి మెట్‌పల్లి



పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చిన్నారి గాయత్రిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, కాంగ్రెస్ నాయకులు మైలారపు రాంబాబు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్, క్రీడా ఉపాధ్యాయులు మరిపెల్లి కార్తీక్,ఆల్‌రౌండ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

## రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామన్నారు. మహిళల గౌరవం, ఆర్థిక భద్రత, సామాజిక సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# మెట్‌పల్లి బస్ డిపో చౌరస్తాలో ముస్తాబైన వాటర్ ఫౌంటెన్

## పునః ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా మున్సిపల్ పాలకవర్గం మరో ముందడుగు వేసింది. పట్టణంలోని బస్ డిపో చౌరస్తా వద్ద గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ఫౌంటెన్‌ను ఆధునిక మోటార్లతో మరమ్మతులు చేసి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఫౌంటెన్‌ను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ లు మంగళవారం లాంఛనంగా పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, సుందరీకరణ పనులపై మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న బస్ డిపో చౌరస్తాలో ఫౌంటెన్ పునరుద్ధరణతో ఆ ప్రాంతానికి కొత్త కళ వచ్చిందని తెలిపారు.



ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తోందన్నారు. ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఈ ఫౌంటెన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహల నిర్మూలనకు పాటుపడాలి

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని అంగన్వాడీ అధికారులు పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, ఉమెన్స్ వీక్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టం గురించి మండలంలోని ఆత్మకూర్, వేంపేట,రాజేశ్వరరావు పేట, బండ లింగాపూర్ గ్రామాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ అధికారులు మాట్లాడుతూ.. అమ్మాయికి 18 సంవత్సరాలు,అబ్బాయికి 21 సంవత్సరం నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు.తల్లిదండ్రులకు,కిశోర బాలికలకు,బాల్య వివాహాల వలన వచ్చే కష్టనష్టాలను ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించి, సామూహిక ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ లు చిట్యాల రాజారామ్, గొరుమంతుల ప్రవీన్,కాట శ్రీధర్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు షమీమ్ సుల్తానా,హేమలత,ఏఎన్ ఎం వసంత,అంగన్వాడి టీచర్లు బిజ్జారపు శ్రీదేవి, నేరెళ్ల రాజేశ్వరి,ప్రమీల, ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే పిట్టలవాడ లోని త్రాగునీటి సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** ఆదివారం సాయంత్రం హై వోల్టేజ్ కరెంటు కారణంగా బావి మోటర్, స్టాటర్ కాలిపోవడం జరిగింది. వెంటనే స్పందించిన ఐదవ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ మున్సిపల్ కమిషనర్, ఏఈ వికాస్ తో మాట్లడి వాటర్ సిబ్బందిని పిలిపించి మోటర్ ని రిపేర్ కి ఇవ్వడంజరిగింది.వార్డు ప్రజలకు ఎలాంటి వాటర్ సమస్య రాకుండా తక్షణమే అధికారులతో మాట్లాడి మున్సిపల్ వాటర్ ట్యాంకర్స్ తెప్పించి. వార్డు ప్రజలకు నీళ్లు అందించారు.బావి మోటర్ ని తక్షణమే రిపేరు చేయించి 24 గంటలలోనే వార్డ్ ప్రజలకు యధావిధిగా నీరు అందించడం జరిగింది.ఇందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,ఏఈ వికాస్ ,పిట్టర్ స్వామి.వాటర్ బాయ్ పురుషోత్తం సిబ్బంది త్వరగా స్పందించి 24 గంటల్లోనే తాగునీరు అందించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మెట్‌పల్లి వార్త

# బాల్య వివాహం బతుకు ఆగం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాస శ్రావణ్ ఆధ్వర్యంలో బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశంపై కుల సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతినకుండా కాపాడటమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని వివరించారు. చట్టం ప్రకారం వివాహ సమయంలో అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని, అంతకంటే తక్కువ వయస్సులో జరిగే పెళ్లిళ్లు బాల్య వివాహాలుగా పరిగణించబడతాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా 181 హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాస శ్రావణ్ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ టీచర్లు రాజేశుని గిరిజ, మర్రిగడ్డ రత్నమాల, ఏఎన్ఎం సలీమున్నిసా, ఆశా వెలిశారు లత తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో దగ్ధమైన తాటివనం పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్

**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్: మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో పర్యటించారు. ఇటీవల మండల కేంద్రంలో అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదైన సుమారు 200 తాటి చెట్లను ఆయన పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన ఈటల, అపరిచిత వ్యక్తులు వరి కొయ్యలను తగలబెట్టడంతో ఈదురుగాలులకు మంటలు వ్యాపించి తాటివనం పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంతో గౌడన్నలకు జీవనాధారం పోయింది. వందలాది కుటుంబాల ఉపాధి ఒక్కసారిగా గల్లంతైంది".. అని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత గౌడ కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. "రైతు గోస బీజేపీ భరోసా" యాత్ర ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నామని ఈటల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. "ప్రజా సమస్యలను గాలికొదిలేసి పనికిరాని అంశాలపై మంత్రులు బిజీగా ఉండడం హాస్యాస్పదం. మేము యాత్ర మొదలుపెట్టిన వెంటనే హడావుడిగా రైతులకు సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటు" అని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాలా సహకరిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ధాన్యం, మక్కల కొనుగోళ్లలో పూర్తిగా విఫలమైందని ఈటల ఎద్దేవా చేశారు. తాటి చెట్లు దగ్ధమైన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కమలాపూర్ మండలంలో ఇటీవల మరణించిన వాళ్ళ కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఫైనాన్స్, వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపింది. సామాన్యుల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలతో వేధింపులకు గురిచేస్తున్న వ్యాపారుల భరతం పట్టేందుకు మంగళవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు 15 ప్రత్యేక పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఫైనాన్స్ కార్యాలయాలు, వడ్డీ వ్యాపారుల ఇళ్లపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టాయి. ఈ దాడుల్లో అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు 6 కేసులు నమోదు చేశారు. నిర్వాహకుల వద్ద నుంచి రూ. 1,39,65,000 (సుమారు కోటీ నలభై లక్షలు) విలువ గల ప్రామిసరీ నోట్లు, పలు ఆస్తుల డాక్యుమెంట్లతో పాటు, రూ. 1,77,000 విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ఒక ప్రకటనలో వెల్లడించారు.అధిక వడ్డీలతో వేధిస్తే కఠిన చర్యలు: ఎస్పీ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని, అధిక వడ్డీలు వసూలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫైనాన్స్



వ్యాపారం చేయడం నేరమని ఆయన స్పష్టం చేశారు.ఆత్మహత్యలకు పాల్పడవద్దు.. పోలీసులకు సమాచారం ఇవ్వండి ప్రజలు తమ తాత్కాలిక, అత్యవసర పరిస్థితుల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇబ్బందుల పాలు కావొద్దని ఎస్పీ సూచించారు. అప్పులు, వడ్డీల భారం మోయలేక ఆత్మహత్యలకు పాల్పడి కన్న పేగులను, కుటుంబాలను అనాథలను చేయవద్దని కోరారు. చట్టబద్ధమైన అనుమతులు ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో మాత్రమే ఆర్థిక లావాదేవీలు జరపాలని స్పష్టం చేశారు. . సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ భరోసా ఇచ్చారు

## పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కాంగ్రెస్ నేతల నిరస్తన

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



పెరుగుతున్న పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలనీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యములో మంగళవారం కాంగ్రెస్ నేతలు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ పెంచుతున్న పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని,భారీ ఎత్తున కాంగ్రెస్ నేతలు బీజేపీ పార్టీని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.ప్రజలపై భారంగా మారుతున్న పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## 9వ రోజుకు చేరిన వివో ఏ ల నిరసన దీక్ష

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తమ డిమాండ్ల సాధన కోసం వి వో ఏ లు చేస్తున్న దీక్ష మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది.మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేస్తున్న దీక్షలో అధ్యక్షురాలు గొడుగు బాలలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయములో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంగారు అంజలి,కోశాధికారి మహంకాళి ఉమారాణి,ఆయా గ్రామాల వి వో ఏ లు పాల్గొన్నారు.

## వివోఏల నిరవధిక సమ్మె

**గంభీరావుపేట, ప్రభాతవార్త**

:సమస్యల పరిష్కరించాలని కోరుతూ గంభీరావుపేట మండలంలోని వివోఏ లు మంగళవారం నిరవధిక సమ్మె పాటించాయి. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ప్రధాన రహదారిలో సమ్మె నిర్వహించారు. వివోఏ లకు కనీస వేతనము 20 వేలు కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ, రెండు లక్షల ఆరోగ్య బీమా, సెర్పు ఉద్యోగులుగా గుర్తింపు, వివో ఏలను సీసీలుగా పదోన్నతి తదితర సౌకర్యాలు ప్రభుత్వ పరంగా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము వివో ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి దండ బోయిన కీర్తి, కోశాధికారి శనిగారం భారతీ, వెన్ను లక్ష్మి, సంతోష, శిరీష, మల్లేశ్వరి, నవిన తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయాలి

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**




: రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు . ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఏ ఐ సి సి ఇచ్చిన పిలుపు ప్రకారం మన పార్టీని బలోపేతం చేయుట కు కమిటీలు వార్డ్ కమిటీ లు వేసుకోవడం జరిగిందన్నారు.ప్రభూత్వం మీద వచ్చే అపవాదులను తిప్పి కొట్టాలన్నారు. దేశం లో బిజెపి పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియచేసి విదంగా ముందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు చెబుతూ పబ్బం గడుపుతుంది అన్నారు .నిరుపేద కూలీలకు ఉపాది పని కల్పించింది ఇందిరా గాంధీ ఉపాది పథకం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిందన్నారు .కునా శ్రీశైలం ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ముందుకు వెళ్లేందుకు అందరం కృషి చేసి మన పార్టీ బలోపేతం అవ్వటం వలన అందరికి ఉపయోగం అవుతుందన్నారు. రాబోవు రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం వచ్చాక కోటి చీరల ఆర్డర్ ఇచ్చి మహిళలకు అందజేశామన్నారు. మళ్ళీ ఇప్పుడు చీరలకు ఆర్డర్ ఇవ్వటం జరిగిందన్నారు. కేటీఆర్ మన ప్రభుత్వం మీద అబద్దాలు చెప్తూ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు . మనం అమలు చేసిన 200 యూనిట్ల కరెంటు పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం మొదటి సంతకం చేసిందన్నారు.తెలంగాణ కేంద్రానికి కుల గనన జరిపి రోల్ మోడల్ గా ఏర్పడిందన్నారు. సన్న బియ్యం ఒక్క మన రాష్ట్రము లోనే ఇస్తుందని, దేశంలో ఎక్కడ ఇవ్వటం లేదన్నారు . ఇందిరమ్మ ఆత్మీయ జీవిత బీమా పథకం 5లక్షల బీమా జూన్ 2 న తీసుకు వస్తున్నాము ఇది దేశం లోనే రోల్ మోడల్ గా ఏర్పడిందన్నారు.గత ప్రభుత్వం లో వున్నా స్కీమ్ లను ఒక్కటి కూడా తీసివేయకుండా ముందుకు వెళ్తు కొత్త పథకాలను ప్రవేశ పెడుతుంది అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, వెంగళ లక్ష్మీనరసు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



## కలెక్టరేట్‌లో కలకలం..

**లిఫ్ట్‌లో ఇరుక్కున్న డీఆర్‌డీఏ అధికారి సాంకేతిక లోపంతో మధ్యలోనే నిలిచిపోయిన వైనం శ్వాస ఆడక ఉక్కిరిబిక్కిరైన అధికారి నరసింహులు తోటి సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం గంటన్నర శ్రమించి సురక్షితంగా బయటకు తీసిన నిపుణులు**

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త**



:రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ ఉన్నతాధికారి లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి ఉక్కిరిబిక్కిరైన ఘటన తీవ్ర కలకలం రేపింది. అకస్మాత్తుగా సాంకేతిక లోపం తలెత్తడంతో సుమారు గంటన్నర పాటు ఆయన లిఫ్ట్‌లోనే బందీగా మిగిలిపోయారు. చివరకు సాంకేతిక నిపుణులు శ్రమించి ఆయనను సురక్షితంగా బయటకు తీసుకురావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. డీఆర్‌డీఏ అధికారి కూర నరసింహులు రోజువారీ విధుల్లో భాగంగా కార్యాలయానికి చేరుకున్నారు. పై అంతస్తులో ఉన్న తన ఛాంబర్‌కు వెళ్లేందుకు ఆయన లిఫ్ట్ ఎక్కారు. అయితే, పైకి వెళ్తున్న క్రమంలో సాంకేతిక కారణాలతో లిఫ్ట్ ఒక్కసారిగా మధ్యలోనే నిలిచిపోయింది. ఎంతసేపటికీ తలుపులు తెరుచుకోకపోవడం, లోపల గాలి సరిగా ఆడకపోవడంతో నరసింహులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తనకు శ్వాస ఆడటం లేదని, త్వరగా కాపాడాలంటూ ఆయన తన మొబైల్ నుంచి తోటి ఉద్యోగులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన తోటి సిబ్బంది వెంటనే కలెక్టరేట్ నిర్వహణ అధికారులకు, సాంకేతిక నిపుణులకు సమాచారం చేరవేశారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న టెక్నీషియన్లు లిఫ్ట్ తలుపులు తెరిచేందుకు తీవ్రంగా శ్రమించారు. సుమారు గంటన్నర ఉత్కంఠ తర్వాత ఎట్టకేలకు లిఫ్ట్ తలుపులు తెరిచి, అధికారి నరసింహులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. గంటన్నర పాటు లిఫ్ట్‌లో ప్రాణాపాయ స్థితిలో గడిపిన అధికారి క్షేమంగా బయటకు రావడంతో తోటి సిబ్బంది, ఇతర అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## నత్తన నడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

**ఇల్లంతకుంట, ప్రభాత వార్త**



మండలములో కొనుగోలు కేంద్రాలు ఆరంభమై నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు పక్రియ నత్తనడక సాగుతుందని టి టి డి పి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం ఒక ప్రకటనలో మంగళవారం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాసులు కుప్పలు,తెప్పలుగా ఉన్నాయని,సరియైన సమయానికి లారీలు రాక,కొనుగోలు పక్రియలో జాప్యం వల్ల రైతులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని అన్నారు.ఒక వైపు రోహిణి కార్తె ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తరలించక దిక్కుతోచని స్థితిలో రైతులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారన్నారు.ధాన్యం కొనుగోల్లు వేగంగా జరుగుతున్నాయని గప్పాలు కొట్టె నాయకులు,అధికారులు ఒక్కసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చి చూస్తే రైతుల పరిస్థితి అర్థం అవుతుందని ఎద్దేవ చేసారు.అలాగే నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో ఉన్న మొక్క జొన్న,పొద్దుతిరుగుడు పంటలను కూడా కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలకు సకాలంలో లారీలు,గన్నీ సంచులు వచ్చేలా చూడాలని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,అధికారులు, స్థానిక ఎమ్మెల్యే రైతుల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని కొనుగోలు పక్రియ వేగవంతం చేసి ధాన్యాన్ని తరలించాలని సత్యం డిమాండ్ చేశారు

# మాకో న్యాయం.. ఇతరులకో న్యాయమా

ప్రశ్నించే గొంతుకను అనచడమే కాంగ్రెస్ ధ్యేయం

ధర్మదీక్షకు అనుమతి ఎందుకు ఇవ్వలేదు

కాంగ్రెస్ నిరసన కార్యక్రమానికి ఎందుకు ఇచ్చారు

సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించాలి

**-బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధర్మదీక్షకు మాకు అనుమతులు ఇవ్వక కాంగ్రెస్ నిరసన కార్యక్రమానికి ఎందుకు అనుమతులు ఇచ్చారని,ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఇటీవల కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారని, అయితే పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నా చేయడానికి పోలీసులు ఏ విధంగా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. తమకో న్యాయం, అధికార పార్టీ నేతలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. శాంతియుతంగా చేసే దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించి, కాంగ్రెస్ నేతలు చేపట్టిన ధర్నాకు మాత్రం పోలీసులు అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ధర్నా ముసుగులో అన్ని రకాల దుకాణాలను బందు చేయించి, అత్యవసర సమయంలో ఉపయోగపడే మెడికల్ దుకాణాలను సైతం మూసి వేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓవైపు ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగక కల్లాలు సక్రమంగా ఏర్పాటు చేయక రైతులు దాన్యం ఆరబెట్టుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఒక బస్సు డ్రైవరు ప్రభుత్వ నిరక్ష్యాన్ని ప్రశ్నించగా అతని ఉద్యోగాన్ని తొలగించి రోడ్డుపైన వచ్చే విధంగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనన్నారు. పెట్రోల్, డీజిల్ పై దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధికంగా ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ జోడించి ఎక్కువ రేటుకు పెట్రోల్, డీజిల్ అమ్ముతున్నారని ఆరోపించారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ రేట్లను ప్రజలు గమనించాలని కోరారు. అడ్డగోలుగా ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ పెంచుతూ సామాన్య జనాన్ని ఇబ్బందులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంతేకాకుండా ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల నియోజకవర్గానికి కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించగా దానిపైన కూడా రాజకీయం చేస్తూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనుకూలమైన స్థలం కేటాయించకుండా కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అనువైన స్థలాన్ని కాకుండా తన స్వలాభం కొరకు తనకు నచ్చిన ప్రాంతంలో స్థలానికి కేటాయించడానికి ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నప్పటికీ జిల్లాకు చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఏ విధంగా కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించలేని మంత్రి ఉండి కూడా లాభం లేదని విమర్శించారు. డ్యూటీ నుంచి తొలగించిన ఆర్టీసీ డ్రైవర్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని, ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు సజావుగా జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బిజెపి తరఫున భారీ ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, 42వ వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, దూరిశెట్టి మమత, సిరిపురం శ్రీనివాస్, గట్టి పెల్లి జ్ఞానేశ్వర్, పవన్ సింగ్, చిట్యాల రాము, గడ్డల లక్ష్మి, మేడిపల్లి పుష్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజా చైతన్యం

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉమెన్స్ వీక్‌లో అవగాహన కార్యక్రమం**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని లింగంపేట్ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉమెన్స్ వీక్ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బాల్యవివాహాల వల్ల కలిగే ఆరోగ్య, విద్యా, సామాజిక సమస్యలపై వివరించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరపాలని సూచించారు. వయస్సు నిండక ముందే బాల్యవివాహాలు నిర్వహిస్తే కుటుంబ సభ్యులు, కులమత పెద్దలు, వివాహానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల రక్తహీనత, ప్రసవ సమయంలో ప్రాణాపాయం, తల్లిశిశు మరణాల ప్రమాదం పెరుగుతాయని తెలిపారు. అలాగే చదువు మధ్యలో ఆగిపోవడం, చిన్న వయస్సులో కుటుంబ బాధ్యతలు పెరగడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా కుంగుబాటుకు గురవుతారని వివరించారు. విద్యాభ్యాసం ఆగిపోవడంతో భవిష్యత్ ఉద్యోగ అవకాశాలు కూడా కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, వార్డ్ కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు అంజలి, విజ్ఞాని, సంధ్యతో పాటు సహాయకురాలు విజయ, గంగు, అనసూయ పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో భవిష్యత్తుకు ముప్పు

జగిత్యాల టౌన్ ప్ర వార్త:

బాల్య వివాహాలతో వారి భవిష్యత్తుకు ముప్పేనని వాటిని నివరించాలని ఐసీడీఎస్ ఏసిడిపిఓ రాజశ్రీ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డులో 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐసీడిఎస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై మంగళవారం స్థానిక కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడిపిఓ రాజశ్రీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు పెళ్లి చేయడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. దీనివల్ల అభివృద్ధిలో అడ్డంకులు ఏర్పడతాయని వివరించారు. బాల్య వివాహ నిర్మూలన చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కవితలు వినిపించారు. అవగాహన కల్పించే షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు లెక్కలు, ఆటలు, క్రీడల వంటి పోటీలు నిర్వహించి, ఆడవారు వాల్యూబల్ అనే సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ ఎం మాదేషి శిరీష, అంగన్వాడీ సూపర్ వైజర్ కవితరాణి, టీచర్లు జోత్స్న, తల్లీ తండ్రులు, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయాలని మంత్రికి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సూచించిన జగిత్యాల డిపో ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుంచి తప్పించడం దుర్మార్గమైన చర్య అని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం గురించి పెద్ద పెద్ద లెక్చర్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ... అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పాతర వేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఖిప్రజాస్వామ్య పునరుద్ధరణఖి అంటూ ఏడో గ్యారంటీగా ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్.. నేడు ప్రజా సమస్యలపై ప్రశ్నించే సామాన్యుల పొట్ట కొడుతోందని ధ్వజమెత్తారు. ఒక సామాన్య డ్రైవర్‌పై ఇంత కక్షసాధింపు చర్యలకు దిగడం చూస్తుంటే ఇది ప్రజా ప్రభుత్వం కాదు, ఒక కర్కోటక ప్రభుత్వం అని స్పష్టమవుతోందన్నారు. విధుల నుంచి అన్యాయంగా తప్పించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే టీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

**సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం బాల్య వివాహాల నిషేధ చట్టం-2006పై అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, సూపర్వైజర్ లావణ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు జరపాలని, అప్పుడే వారు ఆరోగ్యంగా, మానసికంగా, ఆర్థికంగా నిలదొక్కుకోగలరని సూచించారు. బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే లేదా జరిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, సఖి హెల్ప్ లైన్ 181 లేదా 100 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఎంఎల్హెచ్పి అనూష మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంగరి మాధురి, వార్డు మెంబర్ ఆకుల లత, ఏఎన్ఎం శ్రీశైల, ఐకేపీ అధ్యక్షురాలు బక్క శెట్టి నర్సక్క, అంగన్వాడీ టీచర్లు పద్మ, శిరీష, భాగ్య, ఆశా వర్కర్లు లత, జల, హేమలత, గ్రామ కారోబార్ కిరణ్, కిషోర్, స్థానిక బాలికలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**-ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి అని ఆదేశం**

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంతో పాటు, తాళ్ల ధర్మారం, కొల్వాయి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి. దీనికోసం కేంద్రాలలో తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలి అని, ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని రకాల డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని,



ఎలాంటి పెండింగ్ ఉంచకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పూర్తి పారదర్శకత పాటించాలి. రైతులకు సరైన సమాచారం అందించాలి. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుజాతసుజాతా, డీటీ డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, జిపిఓ సుధాకర్, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జన గణన ప్రక్రియ పూర్తి చేయాలి

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు జనాభా గణన ఎంతో కీలకమని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. నగరంలో కొనసాగుతున్న తొలి దశ జన గణన (సెన్సెస్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన రాంనగర్, మంకమ్మతోట తదితర ప్రాంతాల్లో పర్యటించి హౌజ్ లిస్ట్ బ్లాక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా హౌజ్ నంబరింగ్, వివరాల సేకరణ, నమోదు విధానం తదితర అంశాలపై ఎన్యూమరేటర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. జన గణన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచిస్తూ ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని, ప్రజల జీవన స్థితిగతులు, గృహ వసతులు తదితర సమాచారాన్ని ప్రభుత్వ నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని సూచించారు. నగర వ్యాప్తంగా సుమారు 1,66,231 నివాస గృహాలను సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 98,064 గృహాల సర్వే పూర్తైనట్లు తెలిపారు. ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసుకున్న వారు తమ యూనిక్ ఐడీ నంబర్ వివరాలను ఎన్యూమరేటర్లకు అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనకు గణాంకాలే ప్రాతిపదిక అవుతాయని పేర్కొన్న కమీషనర్, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా, పకడ్బందీగా జన గణన ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంచార్జ్ అధికారి వేణు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



## ఎడ్ల బండిపై సుడా కార్యాలయానికి

పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలపై నిరసన

మోడీ సర్కార్ ప్రజలను మోసం చేస్తోంది

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



వెంటనే పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని లేకపోతే ప్రజలతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా సుడా చైర్మన్ ఎడ్ల బండి పై ఇంటి నుండి సుడా కార్యాలయానికి మంగళవారం ఆయన వెళ్లారు.ఎడ్ల బండి నడుపుకుంటూ వెళ్తూ మార్గ మధ్యలో ప్రజలతో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని వివరించారు.సుడా కార్యాలయానికి చేరుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్లో పాయిజన్ ఇచ్చినట్టు రోజు రోజుకు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ సామాన్యుడు జీవితం పై తీవ్ర భారం మోపుతున్నారని అన్నారు.దీంతో అన్నింటిపై ప్రభావం పడి ధరలు పెరుగుతాయన్నారు. గతంలో యుపిఎ ప్రభుత్వం హాయంలో అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధర ఇప్పుడున్న దానికంటే ఎక్కువ ఉన్నా ఆరోజు అరవై రూపాయలకు అందించిందని, వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే వాహనాలలో తిరిగే పరిస్థితి లేదని అందుకే ఎడ్ల బండి పై ఆఫీసుకు వచ్చానని చెప్పారు.మోడీ సర్కార్ కు మాటల గారడి చేసి ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అని పరిస్థితి ఇదే విధంగా కొనసాగుతే ప్రజలతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని ధరలు దించే వరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లిఖార్జున రాజేందర్, పర్వతం మల్లేశం,జగన్ రెడ్డి,గుండటి శ్రీనివాస్ రెడ్డి,పిట్టల రవీందర్,సుదర్శన్, శ్రీధర్ రెడ్డి,పటేల్ శ్రీనివాస్ రెడ్డి,కాంపెల్లి కీర్తి కుమార్,గడమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జీలుగ విత్తనాల పంపిణి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం సుందరగిరి రైతు వేదికలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, పాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణ రెడ్డి, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష ఆధ్వర్యంలో పచ్చి రొట్ట విత్తనాలు జీలుగను మంగళవారం రోజున రైతులకు పంపిణీ చేయడం జరిగింది. చిగురుమామిడి మండలానికు 330 క్వింటాల్ జీలుగ, 50క్వింటలు జనము విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి టీ పున్నం చందర్ తెలియచేసారు. భూసారం పెంపునకు జీలుగ పంట చాలా బాగా పని చేస్తుంది. భూమిలోని పోషకాలను మొక్కలకు అందచేస్తుందని తెలియచేయటం జరిగింది. 30 కిలోల బస్తా 2.20 ఎకరాలుకు సరిపోతుంది కావున రైతులు సద్వినియోగం చేయనుకోవలసినదిగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, ఏఈఓలు అంజలి, అఖిల రైతులు పాల్గొన్నారు. జీలుగ విత్తనాలు పూర్తి ధర కిలో కు 163.50 కాగా ప్రభుత్వ రాయితీ 81.75 రైతు చెల్లించే ధర 81.75 30కిలోల బస్తా ధర 2452.50రూపాయలు ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

## జగ్గయ్యపల్లిలో ఎంపీడీవో విచారణ

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండలంలోని జగ్గయ్య పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో జరిగిన అవినీతి అక్రమాలపై అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో సతీష్ రావు విచారణ చేపట్టారు. జగ్గయ్య పల్లి గ్రామంలో 2019 నుండి 2023 సంవత్సరం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై అప్పటి అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి రాష్ట్ర అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేసారు. అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో వరలక్ష్మి పూర్తి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొరాల వందనా రెడ్డి, ఏఈపీఆర్ వెంకన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి గద్దం వెంకటరమణ, ఏపీవో శ్రీనివాస్, సత్యానంద్, పాల్గొన్నారు

## వెల్దిలో కంటి వైద్య శిబిరం

**మానకొండూర్,ప్రభాతవార్త:** మండలంలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో చొప్పదండి వారి కనకదుర్గ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు పెంచల కిషన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాండురంగం, ఆస్పత్రి కోఆర్డినేటర్ సుమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## డాక్టర్ హరిప్రసాద్‌కు బెస్ట్ ఆస్ట్రాలజర్ 26 అవార్డు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

ప్రముఖ జ్యోతిర్వాస్తు పండితుడు, అంతర్జాతీయ సర్టిఫైడ్ ఆస్ట్రాలజర్ బ్రహ్మశ్రీ డాక్టర్ బరిబద్దల హరిప్రసాద్ గారు ప్రతిష్టాత్మక "బెస్ట్ ఆస్ట్రాలజర్ 26" జాతీయ అవార్డును అందుకున్నట్లు ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, జీవిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని తెలిపారు.సమాజంలో జ్యోతిష్య, వాస్తు రంగాలలో డాక్టర్ హరిప్రసాద్ అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు..

## తప్పుడు ప్రచారం చేయకండి

**-అదనపు కమిషనర్ సువార్త**

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

బంగారు గాజు తన ఇంట్లో కనిపించకపోవడంతో 21న పోలీసులకు ఫిర్యాదు చేశానని మున్సిపల్అదనపు కమిషనర్ జె.సువార్త ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. 23న బంగారు గాజు దొరకడంతో ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. లక్ష్మి తన వ్యక్తిగత గృహ సహాయకురాలు మాత్రమేనని,ఆమె కార్పొరేషన్ ఉద్యోగి కాదని స్పష్టం చేశారు. వ్యక్తిగత విషయాన్ని కార్పొరేషన్‌తో ముడిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం సరికాదని, తన ప్రతిష్టకు భంగం కలిగించే ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బాల్య వివాహం చట్టరీత్యా నేరం

**జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అందుకు పాల్పడితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహ రహిత తెలంగాణ, బాల్యవివాహం బతుకు ఆగం అనే అంశంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయరాదని, చట్టరీత్యా నేరమని, బాలికల చదువు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, చదువు,జీవితం దెబ్బతింటుందని వివరించారు. తెలంగాణను బాల్యవివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప కిషన్, సిడిపిఓ శ్రీలత, సూపర్వైజర్ రమాదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కవిత, సఖి వన్ స్టాప్ సెంటర్ సంగీత, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. పేర్కొన్నారు..






# హుజురాబాద్ డంపింగ్ యార్డుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుజురాబాద్-సిర్సపల్లి గ్రామాల మధ్యన నిర్మించతలపెట్టిన (ప్రతిపాదిత) డంపింగ్ యార్డు (వేస్ట్ టు ఎనర్జీ) ఏర్పాటును తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన, నిర్థిష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ మంగళవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ సిడియంఎ శ్రీదేవిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం సాధించేది ఏమి ఉండదని, ఈ ప్రాంత ప్రజల, పశుపక్షాదుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ ప్రజలు హుజురాబాద్ జెఎసి నాయకులు వివిధ ప్రజాసంఘాల మనోభావాలను పరిగణలోకి తీసుకుని తక్షణమే రద్దు ప్రకటన విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేసారు. డంపింగ్ యార్డు రద్దుకోసం ప్రజలంత మమేకమై కదలివచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన, నిరసనలు, నిరాహారదీక్షలు నిర్వహించినప్పటికి ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన హామీ ప్రజలకు ఇవ్వకపోవడం బాధకరమన్నారు. నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గించే విధంగా డంపింగ్ యార్డు ఏర్పాటుకు ప్రయత్నించడం ప్రజావ్యతిరేక చర్యఅన్నారు. డంపింగ్ యార్డు కారణంగా పరిసర గ్రామాలలో గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురై ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. చెత్త నుండి వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు, గర్భిణీలు, శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, అంటువ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన రోగాలకు గురై ప్రమాదం పొంచి ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. వ్యవసాయభూములు పాడైపోవడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమైపోయి, ఈ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజల మనోభావాలను గౌరవించి, జెఎసి నాయకుల విన్నపాలను పరిగణలోకి తీసుకుని మానవీయకోణంలో సమలోచనలు చేసి తక్షణమే రద్దు జివో విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, వారి భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డు నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేసి మరో చోట డంపింగ్ యార్డు ప్రదేశాన్ని గుర్తించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం రద్దు ప్రకటన తత్సారం చేస్తే.. నియోజకవర్గ ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు.



# బిజీగిరిషరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం

## సమాదులను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు..
## దర్గాలో చాదర్‌ను సమర్పించిన సీపి





**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే సర్వమతాల సమేళనంగా అన్ని హిందూ, ముస్లిం సొదరుల ఐక్యతకు ప్రతీకగా గత 800సంవత్సరాలుగా ప్రత్యేక ప్రార్థనలు అందుకుంటున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బిజిగిరీషరీఫ్ దర్గా ఉత్సవంలోని ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్‌లు దర్గాను సందర్శించి ఈ నెల 28న జరుగనున్న బక్రీద్‌పర్వదినంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గట్టి భద్రత ఏర్పాట్లకు సిపి అధేశించారు. తొలుత దర్గాకు చేరుకున్న పోలీస్ కమీషనర్ గౌస్‌అలంకు దర్గాలోని హ్రజత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మాతుల్లాహ్ అలై, హ్రజత్ సయ్యద్ అజ్మత్ షా వలి రహ్మాతుల్లాహ్ అలై, హ్రజత్ సయ్యద్ అక్బర్ షా వలి రహ్మాతుల్లాహ్ అలై సమాదులను దర్గా మతపెద్దల ద్వారా దర్శించుకుని నియమ నిబంధనలు పాటిస్తూ సిపి గౌస్ అలం చాదర్‌లను తలపై పెట్టుకుని దర్గాలోనికి తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం మత గురువు మౌలానా మహ్మద్ నౌమాన్ అస్మి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. దర్గా కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సీపి గౌస్ అలంను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌస్ అలం మాట్లాడుతూ వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో హిందూ, ముస్లింలు ఐక్యమత్యంగా ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించుకుని దర్శించుకునే దర్గా అని ప్రతియేట బక్రీద్ పండుగనాడు ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి ముఖ్యంగా హైద్రాబాద్ నగరం నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సవ్యంగా దర్శించుకునేందుకు నిరంతర గట్టి పోలీస్ నిఘా భద్రత ఏర్పాట్లను చేసినట్లు పోలీస్ కమీషనర్ గౌస్ అలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజిగిరిషరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ రాజయ్య, కార్యదర్శి ఇంగిలి రాజు, దర్గా అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ నిర్వాహణ అధ్యక్షులు మహ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి మహ్మద్ జమాల్ అష్రఫ్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ నయీమొద్దిన్, దర్గా సభ్యులు సర్వర్ అలీ, షరీఫ్, అజ్మత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జూపాక జీపీ ముందు సిఐటియు ధర్నా

## -- కార్మికురాలిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లి, తిరిగి వచ్చిన మహిళా కార్మికురాలిని విధుల్లోకి తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ హుజురాబాద్ మండలం జూపాక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ నాయకులు, కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ... జూపాక గ్రామపంచాయతీలో ఇల్లందుల విజయ అనే మహిళ మల్టీపర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తోందని తెలిపారు. గత కొంతకాలంగా ఆరోగ్యం క్షీణించడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందిందని, ఆ కారణంగానే విధులకు రాలేకపోయిందని వివరించారు. కోలుకున్న తర్వాత ఆమె తిరిగి విధుల్లో చేరేందుకు రాగా, జీపీ పాలకవర్గం, కార్యదర్శి నిరాకరించడం దుర్మార్గమన్నారు. ఒక కార్మికురాలిని ఉద్యోగం నుండి తొలగించాలంటే కనీస నిబంధనల ప్రకారం ముందస్తు నోటీసులు ఇవ్వాలని, ఆమె ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతేనే తదుపరి చర్యలు తీసుకోవాలని గుర్తు చేశారు. కానీ ఇక్కడ ఎలాంటి రూల్స్ పాటించకుండా, ఏకపక్షంగా తొలగించడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకునూరి సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు అడెపు అరవింద్, మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ రాములు తో పాటు కార్మికులు కొమురయ్య, విజయ, సంపత్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.




# మహిళలకు చీరలు పంపిణీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డులో కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ ప్రారంభించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు, సంఘంలోని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్, ఆర్పిలు, సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి..

## రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించాలి...
## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలను అరికడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పురి రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెల్పూరి రాము. మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేసి, రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఏడాది నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కఠిన చర్యలు తీసుకొని నకిలీ విత్తనాల వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతులకు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను అందించాలని కోరారు. రైతులు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కూడా ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 28వ వార్డులో డ్రైన్ సమస్య పరిశీలించిన మున్సిపల్ చైర్మన్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డును జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఆహ్వానం మేరకు కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామితో కలిసి స్థానిక శిశుమందర్ పాఠశాల నుండి బద్రి షాప్ సెంటర్ వెళ్ళేటువంటి డ్రైన్ వల్ల పరిసర గృహవాసులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రస్తుతం పరిష్కరించడం జరిగిందనీ తెలిపారు. రానున్న రోజుల్లో కొత్త డ్రైన్ నిర్మాణం కోసం సహకరిస్తామని రానున్న రోజుల్లో వర్షకాలంలో అధిక వర్షాల కారణంగా మళ్ళీ సమస్యలు తలెత్త అవకాశం ఉంటుంది కావున గృహ వాసులు ప్లాసిక్ బాటిల్స్, కవర్స్ ఇతర్ర డ్రైన్ లో పడేయకుండా చెత్త డబ్బాలలో వేసి చెత్త బండికి అందించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, బోళ్ళ సదానందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి నిర్వహించిన సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్ ఎంతో దోహదపడిందని మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. టీఫైబర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 26 వరకు నెల రోజులపాటు మంథని, పెద్దపల్లి, రామగుండం, సుల్తానాబాద్ కేంద్రాలలో నిర్వహించగా, మొత్తం 312 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో 6 రోజుల పాటు కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డిజిటల్ స్కిల్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చెప్పారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ స్టూడెంట్ షోకేస్ 2026 లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లాలోని 4 ప్రాంతాల నుండి ఎంపికైన విద్యార్థులు తమ ప్రాజెక్టులు, రోబోటిక్స్ నమూనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత



వినూత్న ఆలోచనలు, డిజిటల్ స్కిల్స్ ప్రజెంటేషన్లు ప్రదర్శించి ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు సాంకేతికత ఆధారిత ప్రపంచంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఆధునిక సాంకేతిక విద్యలో ముందుండాలని, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార సామర్థ్యం, సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెల్లడించారు. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆహ్వానిత అతిథులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సిసి డ్రెనేజ్ లేని వార్డులలో త్వరలోనే డ్రెనేజీలు నిర్మిస్తాం

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

8,9,11 వార్డులలో శానిటేషన్, సిసి రోడ్ పనుల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సిసి డ్రెనేజ్ లేని వార్డులలో త్వరలోనే డ్రెనేజీలు నిర్మిస్తామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని 8, 9 వార్డులలో శానిటేషన్ పనులను, 11వ వార్డు రంగంపల్లిలోని మైసమ్మ ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రెనేజ్ లేని వార్డులలో త్వరలోనే డ్రెనేజ్ నిర్మిస్తామని, అప్పటివరకు వార్డు ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు నిల్వకుండా జేసీబీ సహాయంతో కచ్చా కాలువ తీపిస్తామని చెప్పారు. రంగంపల్లి మైసమ్మ ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర విప్, ఎమ్మెల్యే విజయ రమణా రావు సహకారంతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా డిఎంఎఫ్టి నిధుల ద్వారా అన్ని వాడలలో సిసి రోడ్లు నిర్మించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నుర్జహ సల్మాన్ ఖాన్, నాదీమ్, పూదరి అనూష మహేందర్, అక్కెపల్లి సుజాత క్రాంతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, వార్డు ఆఫీసర్ సంజీవ్, బిల్ కలెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

# మట్టి, ఇసుక అక్రమాల ద్వారా వచ్చే కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

చెరువులకు గండ్లు పెట్టి మరీ దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మట్టి, ఇసుక అక్రమాల ద్వారా వచ్చే కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కనుసన్నుల్లోనే మట్టిమాఫియా తమ దందాను యధేచ్ఛగా కొనసాగిస్తోందని ఆరోపించారు. మట్టి, ఇసుక మాఫియాకు ఎమ్మెల్యే డాన్ గా వ్యవహరిస్తున్నారని, జిల్లాలో ఎన్ని చెరువులకు పూడికతీత తవ్వకాలు, ఎంత మట్టి తవ్వడానికి అనుమతులిచ్చారో అధికారియోం దగ్గర సరైన సమాచారం లేదని మండిపడ్డారు. మట్టిని తరలిస్తున్న లారీల వద్ద లోకల్ వేబిల్లులు మాత్రమే ఉన్నాయని, అయినప్పటికీ జిల్లా సరిహద్దులు దాటి మట్టి తరలివెళ్ళిపోతున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి స్పష్టం చేశారు. మట్టి ద్వారా సమకూరే ఆదాయాన్ని గ్రామానికి 25 శాతం, మండలానికి 50 శాతం, మిగతాది జిల్లా పరిషత్ కు కేటాయించాల్సి ఉన్నా, నిధులు సంబంధిత ఖాతాల్లో జమకాకుండా పక్కదారి పట్టాయని తెలిపారు. జిల్లాలో చెరువులకు, కుంటలకు గండ్లుపెట్టి మరీ మట్టిని అక్రమంగా అమ్ముకుంటూ రైతుల కంట కన్నీటికి కారణమవుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆ?టస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు ఇద్దరూ తోడుదొంగలని, గతంలో మట్టి, ఇసుక అక్రమాలపై తొడలుకొట్టిన ఇద్దరూ ఇప్పుడు వాటాలు పంచుకుంటున్నారని విమర్శించారు. అధికారులు సీజ్ చేసిన లారీల వివరాలను ప్రజలకు తెలపాలని, లేనిపక్షంలో బిజెపి భారీ ఉద్యమాలకు తెరలేపుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కోమల్ల మహేష్, ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, కార్యదర్శి శివంగారి సతీష్ కుమార్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నేత బెజ్జంకి దిలీప్ కుమార్, రామగిరి అఖిల్, బొడ్డుపల్లి కుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఎస్సీని కలిసిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి, రిటైర్డ్ ఐపీఎస్ ఉప్పు తిరుపతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని మంచి రామి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఉప్పు లక్షీ ్మ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి విద్యుత్ శాఖ పెద్దపల్లి ఎస్సీని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని మంచినీటి ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్టింగ్ చేయాలని, ఆలయం నుంచి స్మశానవాటిక వరకు కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చిన్న ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కురుమళ్లవాడలో 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో విద్యుత్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన భీమోజు రామాంజచారి ప్రమాదవశాత్తు ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక నాయకుల కోరిక మేరకు నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగురం రాజేశ్, కన్నం రమేష్, అరికోళ్ల మల్లేష్, గుర్రం లచ్చయ్య, కోరెపు ఓదెలు, అబ్బెంగుల రాజారాం, వడ్లకొండ వీరేశం, శ్రీనివాస్, మేర రమేష్, లింగయ్య, కొమ్మ జోగయ్య తో పాటు మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## వరి వ్యర్థాన్ని కాల్చివేస్తే 25 వేల జరిమానా : ఏవో సంధ్య

క్యాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



వరి కొయ్యలను లేదా వరి గడ్డిని కాల్చివేస్తే చట్టపరంగా రాష్ట్ర ప్రభుత్వం 25000 రైతులకు జరిమానా విధించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సంధ్య తెలిపారు మంగళవారం ఆమె విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ వరి వ్యర్థాలను తగలబెడితే భూసారం తగ్గుతుంద నీ నెలలో ఉండే పంటకు మేలు చేసే సూక్ష ్మ జీవులు చనిపోతాయ నీ మరియు మంటల నుండి వచ్చే పొగ వలన గాలి కాలుష్యం జరుగుతుంది రైతులకు తెలిపారు. అంతే కాకుండా కొన్ని చోట్ల తోటలు, వరి కోతలు కోయని పంట పొలాలు కాలి బూడిద అవుతున్నాయని ప్రమాదవశాత్తు మనుషులు, పశువులు కూడా మంటలో పడి చనిపోతు న్నారు. పంట వ్యర్థాలను నెలలో కలియ దున్నడం వలన నెలలో సేంద్రియ కర్బణం పెరుగుతుంది, పంట వాతావరణ కాలుష్యం కూడా నివారించిన వారవుతారని పంట దిగుబడులు పెంచుతుంది కావున రైతన్నలు గమనించి వరి కొయ్యలు, పంట వ్యర్థలను నెలలో కలియ దున్నాలని రైతులకు తెలియజేశారు

## నేడు పెద్దపల్లికి రైతు గోస బిజెపి భరోసా బస్సు యాత్ర

బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** నేడు పెద్దపల్లికి రైతు గోస బిజెపి భరోసా బస్సు యాత్రను రానుందని, యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ పిలుపునిచ్చారు. రైతు గోస బిజెపి భరోసా బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నేడు మధ్యాహ్నం 2 గంటలకు పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. రైతు గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, వివిధ వరి, మొక్కజొన్న కేంద్రాలను నాయకులు సందర్శించనున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను తెలుసుకోవడానికి, వారికి భరోసా కల్పించడానికి ఈ యాత్ర జరుగుతుందన్నారు.



# మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

చొప్పదండి, ప్రభాతవార్త:

:చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇప్పటివరకు అవకాశం ఇవ్వడంతో పాటు మరోసారి పార్టీ అధిష్టానం తనపై ఎంతో నమ్మకం ఉంచి చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం పట్ల మరింత బాధ్యతతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ప్రతి ఒక్కరు తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షులుగా మీరే ఉండాలంటూ చెప్పడమే కాకుండా అధిష్టానానికి ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు తనకు మరోసారి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఇచ్చేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ మీ సమస్యలే నా సమస్యలుగా తీసుకొని పార్టీ పరంగా, వ్యక్తిగతంగా కూడా ప్రతి ఒక్కరికి బాధ్యుడిగా ఉంటూ అందరినీ కలుపుకొని పార్టీ



అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ఇప్ప శ్రీనివాసరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నందున పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పించిన వారి గెలుపు కోసం అకుంఠిత దీక్షతో కృషిచేసి గెలిపించే వరకు వారి వెన్నంటే ఉండి పార్టీని ఉన్నత స్థితికి చేర్చేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్తానని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## చొప్పదండి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకై కృషి చేస్తా

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందు**

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ పటిష్టతకై అహర్నిశలు కృషి చేస్తానని చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానాపురం చందు పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అవస్థాగత ఎన్నికల్లో భాగంగా చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండవసారి నిజామాపురం చందు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల చందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ల కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రెండవసారి కూడా చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కల్పించిడం అదృష్టంగా భావించి అంతే ఆత్మవిశ్వాసంతో అందరి సహకారంతో చొప్పదండి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగుతానని చందు తెలిపారు.

## బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత

మల్యాల /ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం విద్య భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాలు చూపుతాయని బాల్యవివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని మల్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు పవిత్ర, శారద అన్నారు, మంగళవారం మండలంలోని మ్యాడంపల్లెలో మహిళా వారోత్స వాల సందర్భంగా బాల్యవివాహాలుబతుకు ఆగం అంశం పై ర్యాలీ జరిపిన అనంతరం గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, బాలికల హక్కులపై, బాల్య వివాహాల సమాచారాన్ని వెంటనే పోలీసులకు, ఐసీడీఎస్ అధికారులకు ,చైల్డ్ లైన్ 1098 కు సమాచారం అందించాలన్నారు, సర్పంచ్ అంజయ్య ఉపసర్పంచ్ మల్లేశం బీ ఆర్ బి వర్కర్ శ్రీవాణి , షీ టీం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వైద్య, ఆశ సిబ్బందితోపాటు అంగన్వాడి టీచర్లు లక్ష్మీ ౠ, విజయ ,కవిత పాల్గొన్నారు



## వైద్య విద్యార్థి ఉన్నత చదువులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన మండల మొదటి దళిత ఎంబిబిఎస్ పూర్తిచేసిన వైద్యురాలు బెక్కం నిఖిత తన తల్లిదండ్రులు గంగయ్య పద్మలు కలిసి మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి స్వగృ న మర్యాదపూర్వకంగా కలిశారు, ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందజేయాలని వారు విజ్ఞప్తి చేయగా, అందుకు ఎమ్మెల్యే సత్యం తప్పకుండా ఉన్నత చదువులకు అండగా ఉండి సహకరిస్తామని హామీ ఇచ్చారు, తమ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల వైద్య విద్యార్థి తో పాటు ఆమె తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేకుండా పోయింది, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్ పాల్గొన్నారు,

## నేడు మూడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల,/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని రాంపూర్ విద్యుత్తు ఉప కేంద్రంలో ఏ/ బి స్విచ్ నిర్వహణ పనులను నిర్వహిస్తున్నందున ఈనెల 27 బుధవారం రోజు ఉదయం 11 నుండి 12:30 వరకు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ని రాంపూర్ ఒబులాపూర్ వడ్డెర కాలనీ గ్రామాలకు విద్యుత్ సరదాలు అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని రామన్నపేట ఏ ఈ ఆకునూరి శ్రీనివాస్ కోరారు,

## మానాలలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పూర్తి

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం మాండల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సేకరణ సకాలంలో పూర్తి అయ్యిందని సర్పంచ్ బలమూరి పాపారావు తెలిపారు, మండలంలోనే అధిక వరి ధాన్యం పండించడం తో పాటు తక్కువ సమయంలోనే ధాన్యం రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, మొత్తం 61 లారీలలో 17,322 క్వింటాళ్ల ధాన్యం సేకరణ జరిగిందని వివరించారు, గ్రామంలో కొనుగోలును సత్వరమే జరిగినందుకు సహకరించిన ఎమ్మెల్సీ వెంకట్, ఎమ్మెల్యే సత్యం వ్యవసాయ సహకార రెవెన్యూ అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు,

# చొప్పదండి వార్త

## కార్యకర్తల డిమాండ్ .. విధేయతకు పట్టం కట్టిన అధిష్టానం

చొప్పదండి,ప్రభాతవార్త:



కార్యకర్తల పట్ల అభిమానం పార్టీ పట్ల నిబద్ధత క్రమశిక్షణ తో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీనీ ముందుకు నడిపిస్తూ, మీ సేవ గుణం ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకునే మీ అంకిత భావం, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ తారాస్థాయికి చేర్చిన మీ కృషికి అధిష్టానం కూడా మెచ్చి మరొకసారి ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా, నిజనపురం చందు లను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నియమించడం ప్రతి ఒక్క కార్యకర్తకు ఆనందాన్ని కలిగించే విషయం మీలాంటి నాయకులు మన చొప్పదండి మండలానికి దొరకడం అదృష్టంగా భావిస్తూ మరొకసారి అవకాశం కలిగించిన అధిష్టానానికి అభిమాన నాయకులు మేడిపల్లి సత్యం చొప్పదండి కాంగ్రెస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీని ఇంకా ఉన్నత స్థానం లో వుంచుతనని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో ఆత్మ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, డైరెక్టర్లు ఈర్ల స్వామి , పెరుమాండ్ల రవిందర్ చిలుక సంజీవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న దర్శనానికి భక్తజన జాతర

**25 వేలమంది భక్తుల రాకతో రద్దీ**

**అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, తెల్లవారుజాము నుండి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వాహనాల్లో కొండపైకి చేరుకుని కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి అనంతరం శ్రీ స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు, అంతేకాకుండా క్షేత్రపాలకుడైన శ్రీ బేతాళ స్వామి వారిని కూడా దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 25 వేల మంది భక్తులు రావడంతో కొండపై వాహనాల రద్దీ తోపాటు భక్తుల రద్దీతో నిండిపోయింది, కాగా భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి భద్రత ఏర్పాట్లను చేశారు, కాగా ఆలయంలో ఉప ప్రధానార్చకులు మారుతి ప్రసాద్, అరుణ్, అనిల్, లక్ష్మణ్ ,ప్రసాద్ భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ఈవో అంజన రెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ హరి హరినాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ ,శ్రీనివాస్, అవుట్ పోస్టు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది భక్తులకుఏర్పాట్లలో పాల్గొన్నారు,



# మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు రాజరాజేశ్వరి దేవి మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి క్యాంటీన్ల ఏర్పాటుకు పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. వేములవాడ ప్రభుత్వాసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేద రోగులతో పాటు, వారి సహాయకులకు, అలాగే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. చాలా తక్కువ ఖర్చుతోనే అందరికీ నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం ఇక్కడ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు తో పాటు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఆత్మ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ నూతన సభ్యులుగా బండ శ్రీనివాస్, జాగిరి సురేష్, చెన్నాడి శ్యామల, గోవర్ధన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నూతన సభ్యులకు అభినందనలు తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం నాయకులు, అభిమానులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరేలా పనిచేస్తామని పేర్కొన్నారు.నాయకులు మాట్లాడుతూ నూతన కమిటీ డివిజన్ పరిధిలో రైతులకు మరింత సేవలందించేలా పనిచేయాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక వ్యవసాయ సాంకేతికత, రైతు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనరావుపేటలో వివోఏల నిరసన దీక్షకు సీఐటీయూ మద్దతు

**ప్రభాత వార్త కోనరావుపేట:**



కోనరావుపేట మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన నిరసన దీక్షకు సీఐటీయూ నాయకులు ఎగమాంటి ఎల్లారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా వివోఏలను మోసం చేసిందని ఆరోపించారు.ప్రస్తుతం కేవలం రూ.5 వేల వేతనంతో వివోఏలతో వెట్టిచాకిరీ చేయించుకోవడం అన్యాయమని మండిపడ్డారు. వెంటనే వివోఏలకు రూ.25 వేల గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వివోఏల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో వివోఏలు, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మ కమిటీ చైర్మన్ కు సన్మానం

**చందుర్తి/ప్రభాతవార్త** వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ కమిటీ) చైర్మన్ గా మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన ముస్కు ముకుంద రెడ్డిని చందుర్తి మండలం సనుగుల వార్డు సభ్యులు రామిని సాయి శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ముకుంద రెడ్డి రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షి ంచారు.



## వడ్డీ వ్యాపారుల ఇళ్లపై పోలీసుల దాడులు

**ప్రామిసరీ నోట్లు స్వాధీనం**

**ప్రభాతవార్త కోనరావుపేట:**



అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వడ్డీ వ్యాపారులపై కోనరావుపేట పోలీసులు దాడులు నిర్వహించారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన కస్తూరి కిషన్, ధొంతుల శ్రీరాములు, బీమనపెల్లి ప్రభాకర్ ఇళ్లలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారి ఇళ్లలో ప్రామిసరీ నోట్లు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజలను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అక్రమ వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రభాతవార్త / చందుర్తి** రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల రైతులు జీలగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు, జీలుగులు విత్తుకొని కలియదున్నితే మంచి ఫలితం ఉంటుందని రైతులకు 50 శాతం సబ్సిడి పై విత్త నాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంతో పాటు సనుగుల సొసైటీ కార్యాలయంలో విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధా ర్ కార్డు జిరాక్స్ తో సంబంధిత వ్యవసాయ విస్తీరణ అధికారులను సం ప్రదించాలని సూచించారు. 30 కిలోల బరువు గల జీలుగ విత్తనాల ధర రూ 2452, 40 కిలోల జనుము విత్తనాల 3110.00 ధర ఉంటుందని తెలిపారు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వేములవాడ వార్త

## ఉపాధి హామీ డబ్బులు చెల్లించడం లేదని మందు డబ్బాతో ఆందోళన

**చందుర్తి / ప్రభాతవార్త :**



తమకు చెల్లించాల్సిన ఉపాధి హామీ ట్రాక్టర్ బిల్లుల జాప్యాన్ని నిరసిస్తూ ఓ ట్రాక్టర్ యజమాని పురుగుల మందు డబ్బాతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించిన ఘటన మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన లాండే సంతోష్ 2025 లో ఉపాధి హామీ పథకం కింద రోడ్ల మరమ్మతులకు సుమారు 200 ట్రిపుల మట్టిని తరలించారు. ఉపాధి హామీ టిఏ నాగరాజు బిల్లు ఇస్తామంటే పనులు చేశానని డబ్బులు అడుగుతే నాగరాజు తనని బెదిరిస్తున్నాడని బాధితుడు వాపోయాడు,బిల్లు చెల్లింపుల్లో జాప్యం ఉంటుందని మొదటే వివరించిన సంతోష్ నాగరాజు పూచీకత్తుతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నానని తీరా చూస్తే నాగరాజు చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు ఏడాది గడుస్తున్న అధికారులు దాటవేసే సమాధానం చెప్పడంతో పాటు పనికి సంబంధించిన ఆధారాలు తీసుకురావాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పని మొదట్లో ఒకలా పుర్తయ్యాక మరోలా వ్యవహరించడమే కాక డబ్బులు చెల్లింపులో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై ఏపీవో రాజయ్యను వివరణ కోరగా పనులకు సంబంధించిన పేమెంట్ రికార్డ్ చేశామని,డబ్బులు రాగానే చెల్లిస్తామని తెలిపారు.

## వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**

**ఐకెపి వివోఏల సమ్మె దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం**

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త**



తమ సమస్యలు పరిష్కరించాలని వేములవాడ రూరల్,అర్బన్ మండల ఐకెపి వీ ఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి విఓఏ లు వాలీచాలని వేతనాలతో కాలం వెల్లదిస్తున్నారని, ఉద్యోగ భద్రత లేదని, పనిబారం పెరిగిందని, తక్షణమే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని కోరారు.

## మండల పరిషత్‌లో జూనియర్ అసిస్టెంట్ బదిలీ

**చందుర్తి / ప్రభాత వార్త** చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మూడు సంవత్సరాల పైగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ రమాదేవి వేములవాడ మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళింది, మూడు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తున్న రమాదేవి మండలంలో ప్రజా ప్రతినిధులు ప్రజలతో కలివిడిగా ఉంటూ మంచి గుర్తింపు పొందారు, జూనియర్ అసిస్టెంట్ తో పాటు దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను కూడా బదిలీ చేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఇన్చార్జిల మాయాజాలం

మహబూబ్ పల్లిలో పక్క రాష్ట్రాల వడ్ల కొనుగోలు

పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం

మంథని ప్రభాతవార్త:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకోవడానికి వరి ధాన్య కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా ఇన్చార్జీల నిర్వాకం మూలంగా నెలల తరబడి కల్లాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. మంథని సహకార సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ ప్రాంతానికి చెందిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన కేంద్ర నిర్వాహకులు వారి విధులను విస్మరించి అక్రమాలకు పాల్పడుతూ పక్క రాష్ట్రాలకు చెందిన వరి ధాన్యాన్ని ఇక్కడి నుండి కొనుగోలు చేసి తప్పుడు ట్రక్ షీట్ల ను సృష్టించి జేబులు నింపుకుంటున్నారు. మహబూబ్ పల్లి వరి ధాన్య కొనుగోలు కేంద్రం నుండి విచ్చల విడిగా ఇతర రాష్ట్రాలకు చెందిన ఇతర జిల్లాలకు చెందిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఈ ప్రాంత రైతుల ధాన్యాన్ని నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే ఉంచటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా పక్క రాష్ట్రానికి చెందిన దాదాపు పది లారీల వరి ధాన్యాన్ని అక్రమంగా మహబూబ్ పల్లి కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసినట్లు ట్రక్కు షీట్లను సృష్టించారు. కాగా అక్రమంగా ఇతర ప్రాంతాలకు చెందిన వరి ధాన్యాన్ని విక్రయించే విషయాన్ని



కొంతమంది వ్యక్తులు పసిగట్టి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా పోలీసులు రంగంలోకి ఇతర జిల్లాకు, రాష్ట్రాలకు చెందిన వాహనాల్లో విక్రయించడానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని పట్టుకున్నారు. ఈ సంఘటన పైన మంథని సహకార సంఘం సి ఈ ఓ పోలీసులకు స్వయంగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన మంథని ప్రాంతంలో సంచలన సృష్టించగా ఇంతవరకు పోలీసులు కానీ, అధికారులు కానీ దోషులను శిక్షించ లేకపోయారు. దీనికన్నా ముందు మండలంలోని మల్లెపల్లి గ్రామంలోని వారి ధాన్య కొనుగోలు కేంద్రంలో మహారాష్ట్ర నుండి వరి ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయాలు చేసిన సంఘటన మరువక ముందే మహబూబ్ పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరగటం విశేషం. ఇప్పటికైనా మహబూబ్ పల్లి వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఈ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు గ్రామస్తులకు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో యువతి యువకులకు మహిళలకు 18 సంవత్సరాలు యువకులకు 21 సంవత్సరాలు రానిదే వివాహాలు చేయవద్దని అలా చేసినచో గ్రామ పెద్దలు తల్లిదండ్రులు చట్టప్రకారం శిక్షి ంచబడతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ్మ వార్డు సభ్యులు కృష్ణవేణి, రజిత గ్రామ నాయకులు సంజీవరెడ్డి కావటి సందీప్ ఆయా సునీత పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం ఉట్టిపడేలా ఇందిరమ్మ చీరల డిజైన్లు

కాంగ్రెస్ ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

సచివాలయంలో డిజైన్ల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆత్మగౌరవం ఉట్టిపడేలా ఇందిరమ్మ చీరల డిజైన్లు ఉంటాయని కాంగ్రెస్ ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆడపడుచులకు వారి ఆత్మగౌరవానికి మరింత వన్నె తెచ్చే విధమైన ఇందిరమ్మ చీరల డిజైన్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల్లో ఉన్న ఆడబిడ్డలకు సోదరులుగా ఇచ్చే కానుక ఇందిరమ్మ చీర అని చెప్పారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా ఈ చీరలను రూపొందించినట్లు, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని వివరించారు.

## ఒలింపియాడ్ పరీక్షలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల విశేష ప్రతిభ

-సౌత్ ఇండియా స్థాయిలో ర్యాంకుల కైవసం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఒలింపియాడ్ పరీక్షలలో తమ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఎడుహంట్ ఒలింపియాడ్స్ విశాఖపట్నం వారి రాష్ట్ర స్థాయి శ్రీనివాస రామానుజం మాథ్స్ ఒలింపియాడ్, కలాం సైన్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో ప్రతిభ చూపారు. ఈ సెకండ్ లెవెల్ పరీక్షలలో 300కు పైగా పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతూ ఈ పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొనగా 4వ తరగతి విద్యార్థిని యు. అమూల్య యోగా, 7వ తరగతి విద్యార్థిని బి. నిశ్చిత సౌత్ ఇండియా లెవెల్లో 2వ ర్యాంక్ సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారు. 3వ తరగతి విద్యార్థి పి. అశ్వంత్, 4వ తరగతి విద్యార్థిని హను శ్రీ సౌత్ ఇండియా లెవెల్ 3వ ర్యాంక్ సాధించి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. 6వ తరగతి విద్యార్థిని ఎ. ఆధ్యా పతకాలు సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండంట్ రజని దేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం, బుధవారంపేట్ గ్రామములో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ బావు శ్రీదేవి బాల్య వివాహాల నివారణ పై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని అన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రం లో పేరెంట్స్ తయారుచేసిన వంటకాలు( ప్రత్యేక రెసిపీ) ని పరిశీలించి, అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు రాకేష్, చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, జ్యోతి ,ఎంజాల సతీష్, ప్రణయ్, మాటేటి శ్రీనివాస్, మణెమ్మ, శ్రీనివాస్, రాము, కన్నూరి కొమురయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## షిఫ్ట్ వేళలు మార్చాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి

రామగిరి ప్రభాతవార్త:



ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన షిఫ్ట్ వేళలు మార్చాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఓసిపి టు పిట్ సెక్రటరీ ఎం. సురేష్, బి డబ్ల్యు ఎస్ పిట్ సెక్రటరీ అమరగొండ ప్రోష మంగళవారం గనిమేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి హాజర్ కాగా తీవ్రమైన వేసవి వేడి పరిస్థితుల కారణంగా ఓపెన్ కాస్ట్ గనులు మరియు వివిధ సర్ఫేస్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులు విధి నిర్వహణ సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఆరోగ్యం పని పరిస్థితులపై ప్రభావం చూపే అవకాశం ఉందని కార్మికుల రక్షణ సంక్షేమం కోసం యజమాన్యం తక్షణమే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని పని ప్రదేశాలలో చల్లటి త్రాగు నీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విధి సమయంలో కార్మికులకు తగిన విశ్రాంతి విరామాలు ఏర్పాటు చేయాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు, షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ , మరియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని అంగన్వాడి2 సెంటర్ లో మంగళవారం పౌష్టికాహారమును సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ వంటకాలు తయారు చేశారు. వారిని సర్పంచ్ అభినందించారు. ప్రభుత్వము అందిస్తున్న పౌష్టికాహారం చిన్నారులు, గర్భవతులు, బాలింతలు కచ్చితంగా తీసుకోవాలని ఆమె కోరారు. మంచి పౌష్టికాహారం తింటేనే ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తోగరు పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు పొడిగింపు

జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మే 31, 2026 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మండల. రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, విద్యార్థిని, విద్యార్థులు, 2025 2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు దరఖాస్తులు గడువు పొడగిస్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని, మరిన్ని వివరాల కొరకు 8790153484 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమర్జెన్సీ విభాగం ఒక కీలకమైన భాగం

రోగి ప్రాణాలు అక్కడి వైద్య సిబ్బంది చాకచక్యంపై ఆధార పడి ఉంటుంది

వరల్డ్ ఎమర్జెన్సీ డే సందర్భంగా మెడికవర్ వైద్యులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఆధునిక వైద్య వ్యవస్థలో ఎమర్జెన్సీ విభాగం ఒక కీలకమైన భాగమని, అనేక సందర్భాల్లో రోగి ప్రాణాలు అక్కడ పనిచేసే వైద్య సిబ్బంది చాకచక్యంపై ఆధారపడి ఉంటాయని మెడికవర్ వైద్యులు పేర్కొన్నారు. వరల్డ్ ఎమర్జెన్సీ డేను పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రికి ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజుతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ విభాగం ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రుల్లో స్పెషాలిటీ వైద్యులు ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారో, అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ విభాగం కూడా అంతే కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాలు, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు, విషప్రయోగం వంటి అనూహ్య పరిస్థితుల్లో మొదటి గంటలో అందించే వైద్య సేవలు రోగి ప్రాణాలను కాపాడటంలో నిర్ణయాత్మకంగా ఉంటాయని



వెల్లడించారు. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటలో సరైన వైద్యం అందితే రోగి ప్రాణాలు నిలబెట్టే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే రోగి చుట్టూ గుమికూడడం, అజాగ్రత్తగా కదిలించడం, అవసరం లేకుండా నీళ్లు లేదా ఆహారం ఇవ్వడం వంటి చర్యలు మరింత ప్రమాదాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి, రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో ప్రతి ఆసుపత్రిలో సమర్థవంతమైన ఎమర్జెన్సీ విభాగం ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అత్యవసర వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం, సిద్ధోగ మహోత్సవంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో జరుగుతున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జమదగ్ని కళ్యాణం, సిద్ధోగ మహోత్సవంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు దుర్గం విజయ పర్ష రాములు, మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, కొండ కనకయ్య, సుంకపాక రాజు, సంపత్ గౌడ్, రాకేష్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, విష్ణు, కరుణాకర్, మహేష్, సాయి గౌడ్, అనిల్, వినీత్, దేవరాజు తదితరులున్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**మహబూబాబాద్ రూరల్,మే26,ప్రభాతవార్త:**

జిల్లాలోని భజనతండాలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ అంజలి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 15వాహనాలను గుర్తించారు. 100కిలోల నల్లబెల్లం, 20లీటర్ల గుడుంబా, 20కిలోల పటిక, 16బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 200లీటర్ల బెల్లం పానకంను అక్కడికక్కడే ద్వంసం చేశారు. పలువురుపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ ఘటనలు, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, చెరువులో ఈతకు వెళ్లడం వలన కలిగే ప్రమాదాలు, గంజాయి దుష్ప్రభవాలు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తుల సంచారం, గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ దాడుల్లో సర్కిల్ ఫోర్స్, క్యూ ఆర్ టీ ఫోర్స్, ఏఆర్ మహిళా పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 40మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉద్యమకారులందరిని రాష్ట్రప్రభుత్వం గుర్తించాలి

**గార్ల,మే26,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలి, మలిదశ ఉద్యమకారులందరిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మలిదశ ఉద్యమకారుడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని నిర్వహించిన ఉద్యమకారుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేకే కమిటీలో డాక్టర్ పిడమర్తి రవిని కమిటీ సభ్యులుగా తీసుకుంటే బాగుండేదని సూచించారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రూపొందించిన ఈ నిబంధనలను గ్రామాలు, పట్టణాల్లో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.జిల్లాలోని 385 గ్రామ పంచాయితీలు,5 మున్సిపాలిటీలలో తడి,పొడి,శానిటేషన్ హానికర వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసేలా ఇళ్లు, సంస్థల్లో నాలుగు రకాల చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని సూచించారు. చెత్త తరలించే వాహనాల్లో ప్రత్యేక కంపార్ట్‌మెంట్లు ఉండాలని, వ్యర్థాల ప్రాసెసింగ్, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి ప్రక్రియల్లో నిబంధనలు పాటించాలని తెలిపారు. జూన్ 30 లోపు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, గ్రామాలు మున్సిపాలిటీల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.చెత్త సేకరణ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చాలని, పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో అవసరమైన చోట సేవలను మెరుగుపరచాలని చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఈసీ యాక్టివిటీస్ చేపట్టాలని, వీధుల్లో చెత్త సేకరించే వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు, యూనిఫాం, ప్రొటెక్షన్ కిట్లు అందించాలని సూచించారు. ఆసుపత్రుల నుండి వెలువడే బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలు విధించడంతో పాటు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం స్వతంత్ర సంస్థతో ఆడిట్ నిర్వహించాలని, అక్టోబర్ 31, 2026 నాటికి డంపింగ్ యార్డుల కోసం అనువైన ప్రదేశాలను ఖరారు చేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం స్వచ్ఛ భారత్ మిషన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి

**బయ్యారం,మే26,ప్రభాతవార్త:**

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని జగ్గుతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత పదిరోజుల్లోనే మూడవ సారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. పెట్రోల్‌పై లీటరుకు 2.61రూపాయలు, డిజిల్‌పై 2.71 రూపాయలు పెంచడంతో గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ రూ.7.38పెట్రోల్, డిజిల్‌పై రూ.7.49పైసలు పెంచడం దారుణమన్నారు. ఒక వైపు దేశ ప్రధాని మోడీ ప్రజలకు పొదుపు చేయాలని చెప్పి ఆయన మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు. చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం రూ.15వరకు పెంచడానికి సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇతర ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరకుల ధరలు మరింత పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.




## బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి ఏసీడీపీఓ అరవింద

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



ప్రజా పాలన - ప్రగతి పాలన 99 రోజుల ప్రణాళికల్లో భాగంగా మంగళవారం మండలంలోని గుంజపడుగు, ఇబ్రహీంనగర్, వెనుగుమట్ల గ్రామపంచాయతీలలో బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీడీపీఓ అరవింద మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని సూచించారు. బాలబాలికల రక్షణ, అవసరమైన పిల్లల సంరక్షణ కోసం 24 గంటలు అందుబాటులో ఉండే ఉచిత ఫోన్ నంబర్లు 1098, 181లను సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, జానకి, శ్రీరాములపల్లి, గుంజపడుగు గ్రామాల సర్పంచ్‌లు సల్లూరు శోభన్ గౌడ్, నవ్వ అంజన్న, శ్రీరాములపల్లి ఉపసర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి, చైల్డ్ హెల్ప్‌లైన్ వర్కర్ రాజేశం, అంగన్వాడి టీచర్లు ఎల్లంకి మమత, కస్తూరి పద్మ, రమాదేవి, రాధ, శ్యామలత, శాంత, ఏఎన్ఎం పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆవులను గోశాలకు తరలించిన అధికారులు

**ధర్మపురి,ప్రభాతవార్త.**



రోడ్లపై పశువులు తిరుగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండగా మరో నాలుగు ఆవులను స్థానిక పోలీస్ అధికారులు గోశాలకు తరలించారు. గత కొంతకాలం నుండి ధర్మపురి పట్టణంలోని ప్రధాన రోడ్లపై పశువులు సంచరిస్తుండగా పోలీసులు, మున్సిపల్ అధికారులు వీటిపై పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ ఆవులు యధావిధిగా సంచరిస్తుండగా కొద్ది రోజుల క్రితం మూడు ఆవులను గోశాలకు తరలించారు. కాగా సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి మరో నాలుగు ఆవులను మంగళవారం గోశాలకు తరలించారు. ట్రాఫిక్ నిబంధనలకు అంతరాయం కలగకుండా నిరంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పశువులను రోడ్లపై తిరగకుండా పశువుల యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ సూచించారు.

# జగిత్యాల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడం లక్ష్యం

**-విద్యార్థులకు అనుకూలంగా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు**

**-నర్సింగాపూర్ శివారులో కేంద్ర విద్యాలయానికి ఆరు ఎకరాల స్థలంకు అనుమతులు**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-నర్సింగాపూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడంతో పాటు కేంద్రీయ విద్యాలయానికి నర్సింగపూర్ ప్రాంతంలో ఆరు ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుమంగళవారం జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం కొరకు స్థలాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పరిశీలించారు...ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కేంద్ర విశ్వవిద్యాలయం కొరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరుగిందని అన్నారు. దానిలో భాగంగా కేంద్రీయ విద్యాలయం నిబంధనల మేరకు జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామ పరిధిలో గల వాలంతరి రైతులకు సంబంధించిన పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా కేంద్రీయ విద్యాలయం కొరకు స్థలం కావాలని జిల్లా మంత్రిగా నివేదించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కూడా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అన్నారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి నర్సింగాపూర్ శివారులోని సర్వే నెంబర్ 437లో స్థలం కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచన చేసి ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు. జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయాన్ని నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం 6 ఎకరాల స్థలాన్ని సర్వే నెంబర్ 437లో కేటాయిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే రూ. 33 కోట్లతో ఐటిఐ, ఈ ఏటీసీ సెంటర్ ను ఇక్కడ ఏర్పాటు చేశామని వృద్ధ ఆశ్రమం సైతం ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని తెలిపారు. చల్ గల్ లోని వ్యవసాయ పరిశోధనకు సంబంధించిన వాలంతరీ భూములను 12 ఎకరాలు కేంద్రీయ విద్యాలయానికి, యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి కేటాయించడం జరిగిందని వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి రెండు ఎకరాల స్థలం సరిపోదని వివాదం నేపథ్యంలో నర్సింగాపూర్ లో ప్రభుత్వ భూమి కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం చల్ గల్ మరిన్ని వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనల భవిష్యత్తు అవసరాల కోసం అక్కడి భూములను అంతకు మించి కేటాయించే అవకాశం లేదని తెలిపారు. నర్సింగాపూర్ భూముల ప్రతిపాదనలు జిల్లా అధికారుల ద్వారా కేంద్రీయ విద్యాలయ అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని ఎందుకు నిజామాబాద్ ఎంపీ అరవింద్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జగిత్యాల టి ఆర్ నగర్ నర్సింగాపూర్ శివారులో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ దగ్గర సర్వే నంబర్ 437 లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత గీత కార్మికులకు అండగా ఉంటాం

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 200 ఈత,తాటి చెట్లు కాలిపోయి గీత కార్మికులు తీవ్రంగా నష్టపోయారు.మంగళవారం రోజున ఘటన స్థలాన్ని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,గీత కార్మికుల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత సాహసోపేతమైన వృత్తిలో ఉంటూ జీవనం సాగిస్తున్న కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.దెబ్బతిన్న ఈత తాటి వనాన్ని పునరుద్ధరించేందుకు తన సొంత నిధుల నుంచి బోర్ మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.అంతేకాకుండా,మరిన్ని మొక్కలు నాటించి తోటను తిరిగి అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికే కాటమయ్య కిట్ల పంపిణీ ద్వారా గీత కార్మికుల భద్రతకు,ఉపాధికి పెద్దపీట వేస్తోందని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంట పొలాల్లో వ్యర్థాల దహనంపై రైతులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.వరి కొయ్యలు,పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, ఇలాంటి అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నిబంధనలను అతిక్రమిస్తే 25 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని,ప్రభుత్వం ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తోందని ఆయన స్పష్టం చేశారు.రైతులంతా బాధ్యతగా వ్యవహరించి పంట వ్యర్థాలను తగులబెట్టకూడదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్,సర్పంచ్ వంశీ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,జ్యోతి లక్ష్మణ్ కౌన్సిలర్ చాంద్ పాషా,అడువల జ్యోతి లక్ష్మణ్,ఎమ్మార్వో హకీమ్,అర్ ఐ భూమయ్యా,తిరుపతి గౌడ్ మల్లేశం గౌడ్,జయరాం సురేష్,కుడుకల లక్ష్మణ్,గిరి,శరత్ రావు,గౌడ సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకంటే అభివృద్ధే నాకు ముఖ్యం

**- రైతాంగ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

నాకు రాజకీయాలకంటే అభివృద్ధే ముఖ్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని సినారె కళా మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులకు నూతన పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయం, నాణ్యమైన విత్తనం, పంటలలో సలహాలు, సూచనలు ఇస్తూ శాస్త్రవేత్తలు నిరంతరం రైతు క్షేమం కోసం పాటు పడాలని కోరారు. వేములవాడ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడే రైతు విజ్ఞాన కేంద్రాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, సాంకేతిక సలహాలు ఒకే చోట అందేలా కేంద్రాని ్న ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతు విజ్ఞాన కేంద్రం కోసం 40 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. జిల్లాకు ఒకటే కేంద్రం మంజూరు కాగా, అది వేములవాడకు రావడం అదృష్టకరమన్నారు. రైతుల సంక్షేమంపై నిజమైన హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. అనంతరం సిరిసిల్ల, వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ) కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించగా ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల వేములవాడ పట్టణానికి చెందిన ఆకుల నరేష్ ప్రమాదవశాత్తు కేదార్నాథ్‌లో మరణించగా విప్ వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# కాంగ్రెస్ అనుకూల ఓటర్ల తొలగింపునకు కేంద్రం కుట్ర

**-సర్‌పై అప్రమత్తంగా ఉండాలని పార్టీశ్రేణులకు కవ్వంపల్లి పిలుపు**

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితాను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం పట్ల కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అనుకూల ఓటర్లను తొలగించే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ ఓటర్లను తొలగించే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే ఈ తరహా చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటరును కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఓటరు జాబితాలను పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరిగినా వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల ఓటు హక్కును రక్షి ంచేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సర్ పై మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహించడమే కాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీశ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అలాగే కార్యకర్తలు ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీపై విశ్వాసాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరేలా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా చేపట్టిన సర్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శ్రీశైలం గౌడ్ అన్నారు. జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లు తొలగింపునకు గురికాకుండా చూడటంతోపాటు కొత్తవారిని ఎక్కువ సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయించడం కూడా మనకు అంతే ముఖ్యం కావాలన్నారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, గ్రామస్థాయిలో పార్టీ విస్తరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సుధగోని లక్ష్మినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, బండారి రమేశ్, లింగాల శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ప్రజావాణిలో పిర్యాదు

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి బోళ్ల సదానందంపై అవినీతి,అక్రమ వసూళ్లు, అధికార దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని టీజేఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యగ్గని శ్రీనివాస్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.బోళ్ల సదానందం గత కొన్ని సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ ఉద్యోగాల కల్పన, జీతాల పెంపు, పరిపాలనా పనుల పేరుతో కార్మికులు, సామాన్య ప్రజల నుండి భారీ మొత్తంలో అక్రమ వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు.ఇప్పటికే ఆయనపై గతంలో విజిలెన్స్ విచారణలు, ఏసీబీ దాడులు జరిగినట్లు ప్రజల్లో ప్రచారం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అయినప్పటికీ కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించాడనే ఆరోపణలు వస్తున్నా సంబంధిత అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందని పిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ చెత్త వాహన డ్రైవర్ల జీతాల పెంపు పేరుతో ఒక్కో డ్రైవర్ వద్ద రూ.80 వేల వరకు లంచాలు వసూలు చేసినట్లు ఓ కౌన్సిలర్, డ్రైవర్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఆరోపణలు వినిపించాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి అర్హతలు లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని శానిటరీ ఇన్స్పెక్టర్‌గా కొనసాగించడం వల్ల పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిర్యాదులో ఆరోపించారు.ఈ నేపథ్యంలో బోళ్ల సదానందం ఆస్తులు, ఆదాయ వనరులు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరపాలని, గతంలో జరిగిన దర్యాప్తుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని, విచారణ పూర్తయ్యే వరకు విధుల నుండి సస్పెండ్ చేయాలని, అక్రమ వసూళ్లపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కలెక్టర్‌ను కోరారు.అలాగే జమ్మికుంట మున్సిపాలిటీలో పారదర్శక పరిపాలన నెలకొనేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజావాణిలో అందిన ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, అంశాన్ని సమగ్రంగా పరిశీలించి త్వరలోనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# తండ్రీ కొడుకులపై కత్తితో హత్యాయత్నం

### తండ్రి మృతి, కొడుకు కు తీవ్ర గాయాలు.

### పక్కింటి వ్యక్తితో విభేదాలే కారణం.

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో తండ్రి కొడుకుల పై కత్తులతో హత్యాయత్నం జరిగింది. ఈ సంఘటనలో తండ్రి నందికొండ రాజు (48), మృతిచెందగా, కొడుకు నిశాంత్ (13), తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతర్లపల్లి గ్రామానికి చెందిన ఇంటి పక్కనున్న చల్లూరి చంటి అనే వ్యక్తి తో నెలకొన్న విభేదాలు, భూమికి సంబంధించిన తగాదాలే హత్యకు దారి తీసినట్లు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో తండ్రి నందికొండ రాజు, కొడుకు నిశాంత్ లతో గొడవ పెట్టుకుని సాయంకాల సమయంలో వారిని వెంబడించి మార్గం మధ్యలో చల్లూరి చంటి అనే వ్యక్తి తండ్రి కొడుకుల పై కత్తితో దాడికి పాల్పడగా మొదట కుమారుని నిశాంతును కత్తితో పొడవగా అడ్డు వచ్చిన తండ్రిపై దాడి చేయడంతో అక్కడికక్కడే నందికొండ రాజు ప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు నిశాంత్ కత్తిపోటుతో తీవ్రగాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ దారుణ సంఘటనలో గ్రామంలో ఉద్రికత వాతావరణం నెలకొంది. గ్రామంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులకు సంఘటన స్థలాన్ని చేరుకొని దర్యాప్తు చూస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలుపగా, ఈ విషయంలో భూ తగాదాలని, మరి ఏ ఇతర కారణాలు కాదని, పథకం ప్రకారమే హతమార్చినట్లు స్థానికంగా చర్చ కొనసాగుతుంది.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్సై.



**వీణవంక, ప్రభాత వార్త:** వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు.మంగళ వారం వీణ వంక మండల కేంద్రం ఎస్సై ఆధ్వర్యములో పోలీస్ వాహనాల తనికి తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ లు లైసెన్స్ ,ఇన్సూరెన్స్,ఆర్ సి కాగితాలను పరిశీలించి వాహనాలను వదిలిపెట్టారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ సిపి ఆకస్మిక తనిఖీ..

### విజిబుల్ పోలీసింగ్‌పై అవగాహన పెంచుకోవాలి.. దిశ నిర్దేశం..






**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** సమాజంలో రోజురోజుకు మారిపోతున్న ఆధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు పునికి పుచ్చుకోవాలని మారుతున్న కాలానికి పోలీస్ ఉద్యోగంలో మరింత వేగం పుంజుకోవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం పోలీసులకు దిశనిర్దేశం చేసారు. మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను సిపి గౌస్ అలం ఆకస్మిక తనిఖీ చేసారు. స్టేషన్‌లో ఉన్న సిసి కెమెరాల వ్యవస్థ, రికార్డుల పరిశీలన, పోలీస్ సిబ్బంది పనితీరు, కేసుల రికార్డులను అన్ని పరిశీలిస్తూ.. స్టేషన్ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్‌ను పలు విషయాలపై ప్రశ్నించారు. తొలుత స్టేషన్‌కు చేరుకున్న సిపి గౌస్ అలంకు సిఐ రామకృష్ణగౌడ్ పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు. స్టేషన్‌లోని గదులను, పరిసరాలను పట్టుబడ్డ వాహనాలను సిపి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టిన సిసిటిఎన్ఎస్-2.0, టిఎస్-సిఓపి, ఈ సాక్షలను, సైబర్ క్రైం టూల్స్, బాడీ వార్మ్ కెమెరాల వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లపై పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో పట్టు సాధించి రోజువారి విధుల్లో వాటిని విరివిరిగా ఉపయోగించుకోవాలని సిపి గౌస్ అలం సిబ్బందిని ఆదేశించారు. నిత్యం పోలీస్ స్టేషన్‌లలో నమోదవుతున్న కేసులను త్వరితగతిన పరిష్కారం కోసం స్టేషన్‌లోని రికార్డులను ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌లో ఆయన పరిశీలించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని స్టేషన్ అధికారులను ఆధేశించారు. గ్రామపోలీస్ వ్యవస్థను జమ్మికుంట మండల పరిధిలోని గ్రామాలను సెక్టార్‌లుగా, సబ్ సెక్టార్‌లుగా విభజించి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని సూచించారు.

**విజిబుల్ పోలీసింగ్‌పై పరిపూర్ణ అవగాహన పెంచుకోవాలి..**

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది సైబర్ నేరాలపై మరింత అవగాహన పెంచుకోవాలని, స్టేషన్ క్షేత్ర పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్‌లపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచాలని దానికి విజిబుల్ పోలీసింగ్‌పై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ విధుల్లో సిబ్బంది ప్రతి ఒక్కరు నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్, డ్రంక్ ఆండ్ డ్రైవ్ తనిఖీలలో క్రమం తప్పకుండా నిర్దేశించిన ప్రదేశాలలో సక్రమంగా నిర్వహించాలని సిపి గౌస్ అలం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణతో పాటు రూరల్ సిఐ పులి వెంకట్, పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# పేదల సహనాన్ని పరిక్షించోద్దు

### డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పేదల సహనాన్ని పరీక్షించవద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం రోజున వడ్లూరి కిషోర్ అధ్యక్షతన జమ్మికుంట మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 201718లో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించిందని 80 ఇండ్లు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న పేదలకు కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఎవరికి పంపిణీ చేయకపోవడం మూలంగా ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందన్నారు. నాటి టిఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా ఇండ్లు కట్టించి వదిలేసిందన్నారు. నేటి కాంగ్రెస్ పాలనలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసి పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు, వాటర్, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గతంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకి ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడంలో ఆలస్యం జరిగే కొద్దీ ఇళ్లకు ఉన్న తలుపులు, కిటికీలు, గ్లాసులు, మెటీరియల్ పాడైపోతున్నాయన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సందర్శనలు, పరిశీలనలతో కాలయాపన చేస్తున్నారని మరమ్మత్తులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను ఎప్పుడు పంపిణీ చేస్తారని ప్రశ్నించారు.లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయకుండా ఉద్దేశ పూర్వకంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మీద నమ్మకంతో పేదలు ఇంకా ప్రజా ప్రతినిధుల ఇళ్ల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సహనాన్ని ఓపిక ను పరీక్షించకుండా వెంటనే ఇళ్ళను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు వెంటనే పేదలకు ఇళ్లను పంపిణీ చేయకుంటే పేదలతో కలిసి పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు...మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి... ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి పంటలు పండిస్తే అమ్ముకోవడానికి అన్నదాతలు అరిగోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజులైనా కొనుగోలు సెంటర్లలో పడిగాపులు కాస్తున్నారని తేమ పేర్లతో, తాలు పేరుతో రైస్ మిల్లర్లు రైతుల రక్తం తాగుతున్నారని, క్వింటాల్ కు 6 నుండి 10 కిలోలు కోత విధిస్తున్నారని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్న అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డది చరిత్రలో లేదన్నారు. కొనుగోలు సెంటర్లలో కాటాలు పూర్తయి 10 రోజులు అవుతున్న ఎగుమతులు చేయకపోవడంతో బస్తాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి ధాన్యం, మొక్కజొన్న పంట డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలం దృష్ట్యా తాగునీటిని ప్రతి ఇంటికి సరఫరా చేయాలన్నారు. బోర్లు ఎండిపోయి, మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే అధికారులు వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు గండి గారి సతీష్, జక్కుల రమేష్, బసిర సంపత్ రావు, వడ్లూరి కిషోర్, మధునయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండలములో అందుబాటులో జీలుగా విత్తనాలు.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణ వంక మండలం నర్సింగాపూర్ గ్రామములో నీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,మండల కేంద్రంలో నీ రైతు అగ్రోస్,కె డి సి ఎం ల లో జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వీణవంక వ్యవసాయాధికారి గణేష్ మంగళ వారం తెలిపారు.జీలుగా బస్తా 2452 రూపాయాలు చేయించడంతో పాటు రైతులు తమ ఆధార్ కార్డులు , పట్టా పాస్ పుస్తకాలు జిరాక్స్ లు అందించి బస్తాలు పొందగల రనీ తెలిపాడు.

# వి ఓ ఎ ల నిరసన.



**వీణవంక, ప్రభాత వార్త:** దీర్ఘకాలంగా పెండింగులో తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వి ఓ ఎ లు వీణవంక మండల కేంద్రంలో నీ మండల సమాఖ్య కార్యాలయం ఎదుట శనివారం నిరసనకు దిగారు. ఈ కార్యక్రమములో మండల వి ఓ ఎ ల సంఘం అధ్యక్షురాలు నరహరి శ్రీలత,కార్యదర్శి అర్చన,కోశాధికారి గాజుల లావణ్యతో పాటు 50 మంది పాల్గొన్నారు

## పార్థివ దేహానికి నివాళులర్పించిన అరూరి రమేష్

కాజీపేట్ మండల్ మే26(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పైడిపాల రవీందర్ తల్లి లక్ష్మి మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి. రమేష్

## ఆర్టీసీ రిటైర్డ్ ఈడి సత్యనారాయణ మృతి ప్రగాఢ సానుభూతి తెలిపిన వరంగల్ రీజియన్ అధికారులు కార్మిక సంఘ నాయకులు

మే 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర ఉద్యోగుల ఘర్షణలో గాయపడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆర్టీసీ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గరిమెళ్ళ సత్యనారాయణ మంగళవారం వారి స్వగృహంలో మరణించారు. వీరు వరంగల్ 2 డిపో ఏర్పాటు అయిన తర్వాత వరంగల్ 2 డిపో కి మొదటి డిపో మేనేజర్ గా 1987లో పని చేశారు ఆ తదనంతరం 2006 నుండి 2008 వరకు వరంగల్ రీజినల్ మేనేజర్ గా పని చేశారు 2015లో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) పి మహేష్ లతోపాటు రీజియన్ లోని తొమ్మిది డిపోల మేనేజర్లు సూపర్వైజర్లు, ఎడిసిలు వారికి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు డిఎం గా, ఆర్ ఎం గా, ఈ డి గా ఉన్న కాలంలో సంస్థ ఉద్యోగులతో మంచి సంబంధాలు పెట్టుకుని ఆర్టీసీని లాభాల బాటలో నడిపిస్తూ అనేకమందికి అప్పీళ్లలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వారి సేవలను వరంగల్ రీజన్ కార్మికులు మర్చిపోరని వివిధ సంఘాల కార్మిక నాయకులు సిహెచ్ జితేందర్ రెడ్డి, ఎస్ కె వై పాషా, ఆర్ వి గోపాల్, ఎం ఎస్ రావు, ఎం. శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి అన్నారు. ఈ సందర్భంగా వారికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## జీలుగా జనుము విత్తనాలు పంపిణీ

కాజీపేట్ మండల్ మే26(ప్రభాతవార్త)

కాజీపేట మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కడిపికొండలో పచ్చిరొట్ట,విత్తనాలైన,జీలుగా,జనుము 50 శాతం సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి కావాల్సిన రైతులు భూమి పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు తీసుకుని వచ్చి తీసుకువెళ్లగలరు. కాజీపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏం.సంతోష్ తెలిపారు.

## అక్రమ లే అవుట్ అడ్డుకోవాలి

కౌన్సిలర్ అశోక్ నాయక్

మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త :



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో పంట కాల్వలు పూడ్చి ఏర్పాటు చేస్తున్న అక్రమ లే అవుట్ ని మున్సిపల్ అధికారులు అడ్డుకోవాలని స్థానిక వార్డు కౌన్సిలర్ ఆడోతు అశోక్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం లో ఆయన ఈ అంశాన్ని లేవనేత్తారు. నిబంధనలు పాటించ కుండా ఏర్పాటు చేస్తున్న శ్రీ సార్క్ ప్రాజెక్టు హౌసింగ్ అండ్ అదర్స్ లేఔట్ నిలిపివేయాలని కౌన్సిల్లో తీర్మానం చేయాలని కోరారు. రైతుల పంట పొలాలకు నీళ్లు వెళ్లే కాలువలు పూడ్చుడం ద్వారా కింది పొలాల రైతులకు అందదన్నారు. అదేవిదంగా లే అవుట్ భూమి అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని వెంచర్ యాజమాన్యం ఆక్రమించుకొన్నట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని ఇప్పటికే కలెక్టర్, ఆర్డిఓ లకి ఫిర్యాదు చేసినట్లు అశోక్ నాయక్ పేర్కొన్నారు

# దళితవాడల్లో దగా..

## నీరుకుళ్ళ లో నాసిరకం సీసీ రోడ్లు.. పది రోజుల్లోనే పగుళ్లు.

### . నాణ్యతపై స్థానికుల ఆగ్రహం

ఆత్మకూరు ప్రభాత వార్త, మే 26

మండలంలోని నీరుకుల్లా గ్రామంలో నాసిరకం సిసి రోడ్లు వేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనుల నాణ్యతపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో నిర్మించిన సీసీ రోడ్లు పూర్తై పది రోజులు కూడా గడవక ముందే పగుళ్లు రావడంతో పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దళితుల అభ్యున్నతి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన పనుల్లోనే నిర్లక్ష్యం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు పనులు నాసిరకంగా నిర్వహించారని విమర్శిస్తున్నారు. అంతేకాకుండా సీసీ రోడ్ల ఇరువైపులా వేయాల్సిన మట్టిని



కూడా వేయకపోవడంతో రోడ్ల అంచులు బలహీనంగా మారాయని, దీంతో రోడ్లు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపట్టిన పనుల్లోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు. "పది రోజుల్లోనే రోడ్లకు పగుళ్లు వస్తే ఇవి ఎంతకాలం నిలుస్తాయి?" అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. పనుల నాణ్యతపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నాసిరకంగా నిర్మించిన రోడ్లను పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సింహాద్రి అప్పన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాత వార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో బీర్ల అయిలయ్య , దంపతులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సింహాచలం దేవస్థానం చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను వారికి వివరించారు. స్వామివారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని బీర్ల



అయిలయ్య ,అనిత దంపతులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన ప్రజాసేవకు మరింత ప్రేరణనిస్తుందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి బిఆర్ఎస్ ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఎం మే 26 ప్రభాత వార్త,



ఆత్మకూరు ఎం మండలంలో కూరెళ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎరుకల బుచ్చయ్య కుటుంబాన్ని పరామర్శిస్తూ మాజీ సర్పంచ్ భాష అయిన ఉప్పలయ్య టిఆర్ఎస్ నాయకులు బచ్చు రాధా కిషన్ 5000 ఉప్పలయ్య 5000 ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్ ,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ ,కార్యదర్శి గడ్డం అశోక్ ,వార్డు మెంబర్లు కె మహేష్ ,వడ్లకొండ ధనలక్ష్మి, ఉప్పల నరసింహ, మోతే యాదగిరి రెడ్డి, బి భాష గౌడ్, నార్కట్పల్లి మచ్చగిరి ,ఉప్పల నవీన్ ,ఎరుకల సోమయ్య ఎరుకల రవి ,ఎరుకల పాపయ్య ,తుక్కాపూర్ ఉపసర్పంచ్ బాల నరసయ్య, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మత్స్యగిరి ,ఎరకల లక్ష్మి, ఎరుకల రాజు ,తదితరులు పాల్గొన్నారు

## పల్లెర్లలో నిరుపేద కుటుంబానికి స్నేహితులు 11వేల ఆర్థిక సహాయం

ఆత్మకూరు ఎం మే 26 ప్రభాతవార్త



ఆత్మకూరు ఎం మండలంలో పల్లెర్ల గ్రామానికి చెందిన రాజిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పేద కుటుంబానికి మృతి చెందిన కుటుంబంలో కుమార్తె కు చెందిన పదవ తరగతి విద్యార్థులు 11,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆపద ఉన్నవారికి 2022.. 23 బ్యాచ్ స్నేహితులు ఎవరికీ ఏమైనా ముందుండి పని చేస్తామని వారికి తోచిన సహాయం చేస్తామని అన్నారు. అన్ని విధాలుగా బ్యాచ్ అండగా ఉండి పని చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ శివ సాయి గౌడ్, పాష, హరికృష్ణ సాయికుమార్ ఆఫీస్ ,చరణ్ కార్తీక్, శివమణి, మనోజ్, సాయిరాం, మధు ,ప్రశాంత్, సాయి కిరణ్ ,రజిని, శివాని, కావ్య, లిఖిత, వైష్ణవి ,మాధవి, మానస ప్రణతి ,సౌమ్య ,తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు. జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.